బెంగళూరు తొక్కిసలాట ఘటన..

**- కేఎస్‌సీఏ కార్యదర్శి, కోశాధికారి రాజీనామా**

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర పరిణామాలకు దారి తీసింది. ఈ దుర్ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) కార్యదర్శి ఎ. శంకర్, కోశాధికారి ఇ. జైరామ్ తమ పదవులకు రాజీనామా చేశారు. నిన్న కేఎస్‌సీఏ అధ్యక్షుడికి తమ రాజీనామా లేఖలను సమర్పించినట్లు వారు శనివారం ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


**చైనాలో కొవిడ్-19 లాంటి మరో వైరస్ గుర్తింపు..**

ప్రపంచాన్ని ఇప్పటికే పలుమార్లు వణికించిన కరోనా వైరస్ కుటుంబానికి చెందిన మరో ప్రమాదకర వైరస్ మానవాళిని సమీపిస్తున్నట్లు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రాణాంతక మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ కరోనావైరస్ (మెర్స్-కోవ్)కు దగ్గరి సంబంధం ఉన్న కొన్ని రకాల గబ్బిలాల వైరస్‌లు.. ముఖ్యంగా 'హెచ్‌కేయూ5' అనే ఉపరకం, కేవలం ఒక చిన్న జన్యు మార్పు (మ్యుటేషన్)తో మానవ కణాలలోకి ప్రవేశించి, తదుపరి ప్రపంచ మహమ్మారిని సృష్టించే అవకాశం ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది.


సూర్యాపేట | ఆదివారం | 08-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 89 | పేజీలు: 4 | వెల: రూ.1/-





జూన్7,(నిజం చెపుతాం) : గతేడాది జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోమారు సంచలన ఆరోపణలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. బీజేపీ 'మ్యాచ్ ఫిక్సింగ్'కు పాల్పడి ఈ ఎన్నికల్లో విజయం సాధించిందని విమర్శించారు. ఈ మేరకు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికలో ఆయన ఒక వ్యాసం రాశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, బీజేపీ ఐదు దశల ప్రణాళిక ద్వారా ఎన్నికల ప్రక్రియను నీరుగార్చిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 2024 లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి మొత్తం 288 స్థానాలకు గాను 235 సీట్లు గెలుచుకుంది. ఇందులో బీజేపీ మాత్రమే 132 స్థానాలు దక్కించుకోవడం గమనార్హం. ఇది రాష్ట్ర చరిత్రలోనే బీజేపీకి అత్యుత్తమ ప్రదర్శన. మరోవైపు, కాంగ్రెస్, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపీ (ఎస్పీ)లతో కూడిన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కేవలం 50 సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలపై గతంలోనే తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. తాజాగా తన వ్యాసంలో "ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్‌ను తారుమారు చేయడం, ఓటర్ జాబితాలో దొంగ ఓట్లను చేర్చడం, ఓటింగ్ శాతాన్ని కృత్రిమంగా పెంచడం, బీజేపీకి అవసరమైన చోట్ల దొంగ ఓట్లను లక్ష్యంగా చేసుకోవడం, చివరగా సాక్ష్యాలను దాచిపెట్టడం" వంటి పద్ధతుల ద్వారా బీజేపీ ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. "ఇది చిన్నపాటి మోసం కాదు, మన జాతీయ సంస్థలను కైవసం చేసుకుని పారిశ్రామిక స్థాయిలో చేసిన రిగ్గింగ్" అని ఆయన పేర్కొన్నారు. 2023లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని రాహుల్ తప్పుపట్టారు. ఈ చట్టం ద్వారా, కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారని, ఇది కార్యనిర్వాహక వర్గానికి అనుకూలంగా ఉందని ఆయన వాదించారు. "ముఖ్యమైన సంస్థలో తటస్థ మధ్యవర్తిని ఎందుకు తొలగిస్తారని ప్రశ్నించుకుంటే సమాధానం దొరుకుతుంది," అని రాహుల్ రాశారు. అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. బీజేపీ ప్రతినిధి తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ దేశంలోని రాజ్యాంగ సంస్థలను కించపరుస్తున్నారు. ఈ సమస్యలపై ఎన్నికల సంఘం ఇప్పటికే వివరంగా స్పందించింది" అని తెలిపారు. తమ పనితీరు స్వతంత్రంగా ఉంటుందని, రాజ్యాంగబద్ధమైన చట్టాలకు కట్టుబడి ఉంటామని ఎన్నికల సంఘం గతంలో పలుమార్లు స్పష్టం చేసింది.

## తెలంగాణ గ్రూప్-3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన

**- జూన్ 18 నుంచి జులై 8 వరకు ధ్రువపత్రాల పరిశీలన**

**- నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్ లో గల సురవరం ప్రతాపరెడ్డి వర్శిటీలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్**




హైదరాబాద్,జూన్7,(నిజం చెపుతాం) గ్రూప్-3 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) షెడ్యూల్‌ను విడుదల చేసింది. జూన్ 18 నుంచి జులై 8 వరకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో గల సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ (గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్శిటీ)లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరగనుంది. ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే సర్టిఫికెట్లు తీసుకుని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన గ్రూప్ 3 అభ్యర్థుల జాబితాను https://www.tgpsc.gov.in లో అందుబాటులో ఉంచినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన (సెల్ఫ్ అటెస్టెడ్) ఫోటో కాపీలు తీసుకురావాలని టీజీపీఎస్సీ తెలిపింది.




అమరావతి,జూన్7,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన ఏప్రిల్ 2025 నెలవారీ కీలక సూచికలు తీవ్ర ఆందోళనకరమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, వాస్తవ ఆర్థిక స్థితిగతులకు పొంతన లేదని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని వివరించారు.

జీఎస్టీ వసూళ్లపై ప్రభుత్వ మాయాజాలం...

మే 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, 2025 ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి నికర జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లుగా నమోదయ్యాయని, జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇదే అత్యధికమని గొప్పలు చెప్పుకుంది. సాంకేతికంగా చూస్తే, అన్ని సర్దుబాట్ల తర్వాత వచ్చేదే నికర జీఎస్టీ. అయితే, కాగ్ విడుదల చేసిన 2025 ఏప్రిల్ గణాంకాలు అసలు నిజాన్ని తేటతెల్లం చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే, అంటే 2025 ఏప్రిల్ లో, రాష్ట్ర జీఎస్టీ ఆదాయాలు 2024 ఏప్రిల్ తో పోలిస్తే ఏకంగా 24.20% మేర తగ్గుదల చూపించాయి. కాగ్ గణాంకాలు బహిర్గతమైన వెంటనే, ప్రభుత్వం మరోసారి మే నెలలో కూడా జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో ఉన్నాయని పేర్కొంటూ ఒక కుట్రపూరితమైన ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో, 2025 ఏప్రిల్ లో కేంద్ర ప్రభుత్వం ఐజీఎస్టీ నుంచి ముందస్తు కేటాయింపుల సర్దుబాటు కింద రూ. 796 కోట్లు మినహాయించుకుందని, అందుకే జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని పేర్కొంది. వాస్తవానికి, ఐజీఎస్టీ ముందస్తు కేటాయింపు అనేది ప్రభుత్వ ఖాతాల్లోని మేజర్ హెడ్ 0006 కింద మైనర్ హెడ్ 110 పరిధిలోకి వస్తుంది. ఇది ఒక సాధారణ ప్రక్రియ. అన్ని సర్దుబాట్లను లెక్కించిన తర్వాతే నికర జీఎస్టీ ఆదాయాలు నిర్ధారిస్తారు. గత సంవత్సరాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగింది. మే 1వ తేదీ ప్రకటనలో 2025 ఏప్రిల్ నికర జీఎస్టీ వసూళు రూ. 3,354 కోట్లు అని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రూ. 796 కోట్లు సర్దుబాటు అయ్యాయని చెప్పడం, కాగ్ ద్వారా జీఎస్టీ ఆదాయాల గురించిన నిజం బయటపడిన తర్వాత దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని స్పష్టంగా అర్థమవుతోంది




- ఆదివారం రోజున కేబినెట్ విస్తరణ జరిగే సూచనలు
- కొత్తగా మూడు మంత్రి పదవులు వచ్చే అవకాశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో త్వరలోనే కొత్త మంత్రులు

హైదరాబాద్,జూన్7,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో త్వరలోనే కొత్త మంత్రులు చేరే అవకాశం ఉంది. విస్తరణ ప్రక్రియ రేపు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురు నుంచి నలుగురు సభ్యులకు స్థానం కల్పించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీలో అంతర్గత కసరత్తు వేగవంతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై సీనియర్ నాయకులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. అధిష్ఠానం నుంచి సూత్రప్రాయంగా అనుమతి లభించడంతో, మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలపడంతో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## ముంబయి ఐసీటీకి ముఖేశ్ అంబానీ రూ.151 కోట్లు అందజేత

**- ప్రొఫెసర్ ఎంఎం శర్మ పుస్తకావిష్కరణలో ప్రకటన**

**- గురువుకు ఇచ్చే గురుదక్షిణగా ఈ విరాళం అన్న అంబానీ**

**- 1970లో ఐసీటీ (అప్పటి యూడీసీటీ) నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అంబానీ**

**- ప్రొఫెసర్ శర్మను 'గురు ఆఫ్ భారత్' అని కొనియాడిన వైనం**



రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తాను విద్యనభ్యసించిన ముంబయిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసీటీ)కి ఏకంగా రూ.151 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని సంస్థ అభివృద్ధికి ఏ విధంగానైనా ఉపయోగించుకోవచ్చని ఆయన సూచించారు. విఖ్యాత రసాయన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఎంఎం శర్మ జీవిత చరిత్ర ఆధారంగా రూపుదిద్దుకున్న 'డివైన్ సైంటిస్ట్' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ముఖేశ్ అంబానీ ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విరాళం తన గురువు ప్రొఫెసర్ శర్మకు ఇచ్చే గురుదక్షిణ అని పేర్కొన్నారు. ముఖేశ్ అంబానీ 1970వ సంవత్సరంలో ఐసీటీ నుంచి కెమికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయ్యారు. ఆ రోజుల్లో ఈ సంస్థను యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (యూడీసీటీ)గా పిలిచేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. సుమారు మూడు గంటలకు పైగా ఐసీటీ ప్రాంగణంలో గడిపిన అంబానీ, యూడీసీటీలో తన విద్యార్థి దశ జ్ఞాపకాలను, ప్రొఫెసర్ శర్మతో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ప్రొఫెసర్ శర్మ దార్శనికత వల్లే భారత ఆర్థిక వ్యవస్థలో కీలక సంస్కరణలకు బీజం పడిందని అంబానీ అభిప్రాయపడ్డారు. "భారత పరిశ్రమను లైసెన్స్ పర్మిట్ రాజ్ కబంధ హస్తాల నుంచి విడిపిస్తేనే దేశం పారిశ్రామికంగా పురోగమిస్తుందని, ప్రపంచ దేశాలతో పోటీ పడగలదని ప్రొఫెసర్ శర్మ బలంగా నమ్మేవారు. ఈ విషయాన్ని అప్పటి పాలకులకు అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన విజయం సాధించారు," అని అంబానీ వివరించారు. తన తండ్రి, రిలయన్స్ వ్యవస్థాపకులు ధీరూబాయ్ అంబానీ కూడా దేశ పారిశ్రామిక ప్రగతి కోసం ఎలా తపించేవారో, అదే ఆకాంక్ష ప్రొఫెసర్ శర్మలో కూడా కనిపించేదని ఆయన అన్నారు. ప్రొఫెసర్ శర్మను 'గురు ఆఫ్ భారత్'గా అభివర్ణిస్తూ, ఆయన సేవలకు గుర్తింపుగా ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు ముఖేశ్ అంబానీ సభాముఖంగా తెలిపారు.

## దండకారణ్యంలో వరస ఎన్‌కౌంటర్లు

**- మరోమారు దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్**

**- ఇద్దరు మావోయిస్టుల అగ్ర కమాండర్లు మృతి**

**- స్పెషల్ ఫోర్స్,అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్**

**- అగ్రనేతలు ఉన్నట్లు భావిస్తున్న బలగాలు**

చర్ల, జూన్ 07(నిజం చెపుతాం) : ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్య క్షేత్రంలో మావోయిస్టులపై భద్రతా దళాల దాడులు కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి దంతెవాడ జిల్లాలోని కవచా-బాసగూడ అటవీ ప్రాంతంలో కేంద్ర సాయుధ దళాలు మావోయిస్టులకు తగిన బుద్ధి చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్లో ఇద్దరు మావోయిస్టుల మృతిచెందినట్లు భద్రతా బలగాలు తెలిపారు. మృతులు దక్షిణ బస్తర్ డివిజన్‌కు చెందిన అగ్ర కమాండర్లు కావడం గమనార్హం. ఆ ప్రాంతంలో స్పెషల్ ఆపరేషన్ మృతుల వద్ద భారీగా ఆయుధాలు, పేలుళ్ల సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఘటనాస్థలిలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ( సీఆర్పీఎఫ్ ) కోబ్రా బెటాలియన్, డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్, ఇతర విభాగాల బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. భద్రతా బలగాలు అందించిన సమాచారం మేరకు, మావోయిస్టుల అగ్రనేత హిందా కూడా అక్కడే ఉన్నట్లు భావిస్తున్నారు. మరో 30 మంది మావోయిస్టులు ఈ ప్రాంతంలో తలదాచుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతుల మృతదేహాలను గుర్తింపు కోసం దంతెవాడకు తరలించారు.

# డిండి పట్టణ కేంద్రంలో ఘనంగా బక్రీద్ వేడుకలు





డిండి జూన్ 07, నిజంచెపుతాం:
డిండి పట్టణ కేంద్రంలో ని ఈద్గా ఎ ఖాద్రియా లో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ ఘనముగా జరుపుకున్నారు పండితులు నాజూరుల్ హక్ గారు బక్రీద్ పండుగాకి సంబంధించి నమాజ్ చదుపివ్వడముజరిగినది పెద్దలు పిల్లలు ఒకరికి ఒక్కరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండితులు బక్రీద్ (ఈదుల్ ఫితర్ )గురించి కృప్తముగా వివరించడముతో సహా (ఈదుల్ ఫితర్ ) అదృతముగా భావించాలని అన్నారు.డిండి పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్ ఈ ఈద్ ఉల్ ఫితార్ వేడుకలనుకు సంబంధించి మాట్లాడుతూ హిందూ ముస్లింలు కలిసిమెలిసి సోదర భావం సమానత్వం సమైక్యత స్పూర్తిని నింపే విధంగా బక్రీద్ వేడుకలు ఉంటాయని తెలియజేసినరు. ఈ కార్యక్రమములో ఖాద్రీయ మజీద్ ఇమామ్ నజ్రూలుల్ హక్, మైనారిటీ పెద్దలు అబ్దుల్ రజాక్, మైనారిటీ కమిటీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ కలీం, పీర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ రషీద్, మొహమ్మద్ ఖయ్యూమ్, కమిటీ సభ్యులు జవ్వాద్ , సలీం, రహమాన్, నాసిర్,షేఖ్ రహీమ్, మూస,ఇస్మాయిల్, నజీర్, ముజాహిద్ ఖాన్, అయ్యూబ్, షేఖ్ అవేజ్, సోహైల్, మొయిన్, రహమతుల్లా, మఖ్తర్, హలీం, మోసీన్, కరీం, గని, మహేరాజ్, జహీర్, సీరాజ్, అబ్దుల్ సలాం, చాంద్ పాషా, నిరంజన్,బాబా, అబ్దుల్లా,అబ్దుల్ ఖయ్యూమ్, ముస్లిం మైనారిటీ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



నకిరేకల్ జూన్ 7 ( నిజం చెపుతాం) నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ముస్లీం సోదరులు త్యాగానికి ప్రతీకగా ఘనంగా జరుపుకొనే బక్రీద్ ( ఈద్ - ఉల్ - అధ)లి పండుగ సందర్భంగా ఈద్గా వద్ద మౌలానా అబ్దుల్ రషీద్ గారిని కలిసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ద్దైద రవీందర్ - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో యం.డి హఫీజ్ , యం.డి యూసుఫ్ , జానీ , ఫయాజ్ , సలీం , మహేష్ , పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డిండిమండలంలో ముమ్మరంగా రెవిన్యూ సదస్సులు




డిండి జూన్07, నిజంచెపుతాం :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు జూన్ 3 నుండి 16 వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా డిండి మండలంలోని టీ గౌరారం గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించినట్లు తాహసిల్దార్ అంబటి ఆంజనేయులు తెలిపారు. నేటి వరకు 542 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. మండలంలో రెండు బృందా లుగా రెవెన్యూ అధికారులుగ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నామని మొదటి టీంకు తాహసిల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో, రెండవ టీము డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సరోజ ఆధ్వర్యంలో సదస్సులు కొనసాగుతున్నాయని తాహసిల్దార్ తెలిపారు. రైతులకు సంబంధించిన భూమి వివరములు, సర్వే నెంబర్లు తప్పుగా, పాసుబుక్కులలో పేరు తప్పుగా ప్రచురితమైన, భూమి ఎక్స్టెండ్ లో తేడాలున్నా, పట్టాదారు పాసుబుక్కులో కులము, గ్రామము, ఇంటిపేరు కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా ఉన్నట్లయితే, తదితర సమస్యలపై గ్రామసభలలోవిన్నవించుకోవాలని, అప్లికేషన్లు గ్రామ సభలో అందిస్తామని వాటికి ఆధార్ కార్డు జత చేసి అందించాలని,ఈ సదవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని, డిండి తాహసిల్దార్ ఆంజనేయులు రైతులకు పిలుపునిచ్చారు.

# యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం




చౌటుప్పల్,జూన్7(నిజం చెపుతాం):
ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం రోజున చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం,మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ శాఖ కార్యదర్శులను యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం జిల్లా క్లాసులను జయప్రదం చేయాలని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తాతుందని, ప్రపంచంలో ఎన్నో దేశాలు మన రాజ్యాంగాన్ని స్పూర్తిగా తీసుకొని తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయని, కాని మన దేశంలోని మతోన్మాద శక్తులు మన రాజ్యాంగం పై దాడులు చేస్తూ,దేశాన్ని అన్ని విధాల ఆదోగతి పాలు చేస్తున్నాయని విమర్శించ్చారు.పార్టీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలపై నిర్మితమైన చరిత్రను గుర్తుచేస్తూ, సమాజంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల హక్కులు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించే విధంగా అనేక అడ్డంకులను అదిగమిస్తూ పార్టీని భలోపేతం చేసే దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా క్లాసులను జయప్రదం చెయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,మండల కమిటీ సభ్యుల చీరిక సంజీవరెడ్డి,పొట్ట శీను, అంతటి అశోక్,బోదాసు వెంకటేష్,కొండే శ్రీశైలం,బోయ యాదయ్య,కొంతం సుశీల,చెరుకు లక్ష్మమ్మ, మీసాల శీను తదితరులు పాల్గొన్నరు.

# అభివృద్ధి చేయడం చేతగాక ప్రతిపక్షాల మీద నోరు పారేస్తున్న సీఎం ఖబర్దార్



వలిగొండ జూన్ 7 (నిజం చెపుతాం):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు అసెంబ్లీ నియోజవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటుందని, తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందిస్తలేదని, తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక పోతున్నారని అనేక విమర్శలు నరేంద్ర మోడీ మీద చేయడం జరిగింది. ఆ విమర్శలకు నిరసనగా శనివారం భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని సంగెం గ్రామంలో గల మూసీ నది ఒడ్డున ఉన్న భీమ లింగేశ్వర స్వామి ప్రాంగణంలో ముఖ్యమంత్రి చేసిన విమర్శలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఈ సంగెం గ్రామాన్ని సందర్శించి ఇక్కడున్న శివయ్య దేవాలయం అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు ప్రకటించడం జరిగిందని అన్నారు. మూసి ప్రక్షాళన చేస్తానని ఇక్కడ మూసి నీరు సాగు, తాగు నీరు వినియోగించుకునే విధంగా శుద్ధి చేస్తానని ప్రకటించడం జరిగిందని ఏది కూడా ఆచరణలో పెట్టడం లేదన్నారు. ఇచ్చిన ఎన్నికల హామీల నెరవేర్చలేని స్థితిలో ఈ రేవంత్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. హామీలను దాటవేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని నాయకులు విమర్శించడం జరిగింది. ఈ ప్రభుత్వం నడవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులే అని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జ్ఞానోదయం కలగాలని బీమలింగేశ్వరుని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కందుల తానేష, మాజీ మండలాధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్, వలిగొండ మండల బిజెపి నాయకులు లోడే లింగస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎలిమినేటి వెంకటేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, బుంగమట్ల మహేష్, కొత్త రామచంద్రం, పబ్బు రమేష్, చెరక దానయ్య, గంగపురం శ్రీనివాస్, నరేష్, ఇస్తారి, ఏరువ కృష్ణ, ఆవుల శీను, అంబటి సైదుల్ రెడ్డి, విష్ణు చారి, మహిళ కార్యకర్తలు, ఇతర గ్రామాల కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన మజీద్ కమిటీ అధ్యక్షుడు



వలిగొండ జూన్ 7 (నిజం చెపుతాం):
శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులు మతసామరస్యంతో బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని తెలియజేస్తూ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేకు అఖిల్ పాషా కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిని లింగయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్, చెరుకు శివయ్య గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు అబ్దుల్ రవుఫ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



మోటకొండూరు,జూన్ 07(నిజం చెపుతాం):
మోటకొండూరు మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా అనంతరం జిల్లా ప్రజలకు జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు,అనధికారులకు బంధుమిత్రులకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు, పోలీస్ శాఖకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



రామన్నపేట జూన్ 7 (నిజం చెపుతాం):
గ్రామ ప్రజలు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ సంఘం అధ్యక్షుడిగా నోముల స్వామి, ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శివ కుమార్, సహాయ కార్యదర్శిలుగా ముత్యాల సాయిలు, చిప్పలపల్లి అంజయ్య, నోముల మల్లేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు నోముల స్వామి మీడియాతో మాట్లాడుతూ.. నీర్నెముల గ్రామ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ యువజన సంఘం కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ యువజన సంఘం అభివృద్ధికి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీర్నెముల గ్రామ ప్రజలు, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్




– ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారంకై, చట్ట పరిరక్షణ కోసం ధర్నా

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 07(నిజం చెపుతాం):
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 9న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని అన్నారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని,అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లుగా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలనే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు





సంస్థాన్ నారాయణపురం,జూన్7,(నిజం చెపుతాం):
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి.లబిదారుడు మేకల కాశయ్య,ఇంటి నిర్మాణ శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మ ఆధ్వర్యంలో చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ప్రతి ఒక్క ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.గత బి ఆర్ఎస్ ప్రభుత్వం 10,పది సంవత్సరాలు గడిచిన బీద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా రాలేదని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేద ప్రతి ఒక్కరికి ఇల్లు వస్తుందని ప్రతిపక్ష పార్టీల అసత్య ఆరోపణలను నమ్మవద్దని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు అని చేతల ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్సనబోయిన నరసింహ,ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు,లింగంపల్లి రేణుక,ఎస్సీ సెల్ నాయకుడు దుబ్బాక నవీన్,బండి యాదయ్య,మేకల వెంకటయ్య,లింగంపల్లి వెంకన్న,యాదయ్య,మేకల యాదగిరి,మేకల రవి,తదితరులు,పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం



డిండి జూన్ 07, నిజంచెపుతాం:
డిండి మండల కేంద్రాములో నేడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింకారు సైదా అధ్యక్షతన స్థానిక ఇ. జె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కేతావత్ లాలూ నాయక్ గారు విచ్చేసి మార్గదర్శనం చేయడం జరిగింది అని ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ 11 సంవత్సరాల పరిపాలన పై పార్టీ కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తుల కన్నా దేశం గొప్పది అని చెప్పే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ దేశంలో మరేది లేదన్నారు... దేశభద్రతా, దేశ ప్రజల రక్షణ విషయంలో ప్రధానమంత్రి మోడీ గారు ఎక్కడ రాజీ పడడం లేదు... సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్ సింధూరం లాంటి సంఘటనలు దానికి నిదర్శనం అని బీజేపీ ప్రభుత్వంలోకి అధికారం లోకి వచ్చిన తర్వాత ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం నేడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.అని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత 11 వ స్థానం లో ని ఆర్థిక వ్యవస్థను 4 వ స్థానం చేర్చిన ఘనత నరేంద్ర మోడీ గారిని మరియు రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తిరిగి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు... ప్రతి సంవత్సరం రైతులకు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైంది.. 6 గ్యారంటీల అమలను కాంగ్రెస్ మరిచిపోయింది.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం ఇస్తాం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్యాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని పార్లమెంట్ ఎన్నికలతో రుజువైంది.. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుంది వారు మాట్లాడారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి.బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమనగంటి కృష్ణ. జిల్లా కౌన్సిల్ సభ్యులు వావీళ్ళ అంజి యాదవ్. ఎలాకుర్తి జైపాల్. కుంభం రామ కృష్ణ. గాయాల రాఘవేందర్. మేళ్ల సాయి కుమార్. సాయి గౌడ్. సంతోష్ అమృత్. అంజి. సందీప్. సురేష్. అజ్జు. బాస్కర్. రెనయ్య.చింటూ. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ జీవిత భీమా పథకం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 07(నిజం చెపుతాం):
సామాన్య ప్రజల మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహదపడుతుందని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి అన్నారు. భువనగిరి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ మేకర్ 2024-25 సంవత్సరానికి క్లబ్ క్వాలిఫైయర్ గా భువనగిరి బ్రాంచ్ టిఎస్ టు ఏరియా టాపర్స్ బద్దం సాయికిరణ్ రెడ్డి బెస్ట్ అవార్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డులు దక్కించుకోవడం ఎంతో గర్వకరణంగా ఉందని అన్నారు. తనను సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. భువనగిరి బ్రాంచ్ కి అవార్డు దక్కించుకోవడం తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాంచ్ కి అవార్డు దక్కడం వల్ల కృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదగాలని భవిష్యత్తులో ఆర్థికంగా అభివృద్ధి చెంది స్థిరపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పొదిలి కృష్ణ,బ్రాంచ్ మేనేజర్ ఆదం రూతు, భువనగిరి బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రజల గోడు పట్టించుకోని ఎమ్మెల్యే

బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డా.నాగం వర్షిత్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,జూన్7, (నిజం చెపుతాం):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్విరాజు గౌడ్, అ ధ్యక్షత న నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అంతేకాకుండా వికసిత్ భారత్ లక్ష్యం సాకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని,అయోధ్య రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు,సర్జికల్ స్ట్రైక్,ఆపరేషన్ సిందూర్ తో పాటు 2014కు ముందు మన దేశంలో 36 శాతం,ఉన్న పేదరికం గత 11 సంవత్సరాల మోదీ సుపరిపాలనలో 9 శాతానికి తగ్గిందని అదేవిధంగా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచం మొత్తంలో మన దేశం వాటా 40 శాతానికి పెరిగిందని ఇలా ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశంప్రధానమంత్రి కి అభినందనలు తెలుపుతోందని అన్నారు.ఇదే మన తెలంగాణ రాష్ట్రం విషయానికి వచ్చినట్లయితే విభజన తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న మన తెలంగాణ రాష్ట్రం గత బిఆర్ఎస్ పాలనలో,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఒకరికొకరు పోటీపడి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పాలనను అటకెక్కించారని ఆయన అన్నారు.ఇక స్థానిక మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏమైనా ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు.హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న సంస్థాన్ నారాయణపురం మండలంలో కొన్ని దశాబ్దాలుగా సాగునీరు లేక ఈ ప్రాంత ఈ మండల రైతులు,రైతు కూలీలు హైదరాబాద్ కు వలస వెళ్లి జీవనోపాధి గడుపుతున్నారని,అంతేకాకుండా నారాయణపురం మండలంలోని అల్లం దేవి చెరువు,గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం,నాగవారి గూడెం,గుజ్జ,గ్రామపంచాయతీ పరిధిలోని ఏపూర్,కు వెళ్లే రోడ్డు లింగ వారి గూడెం,వెళ్లే రోడ్డు చల్మెడ, గ్రామానికి వెళ్లే రోడ్డు కొత్తగూడెం,గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు అనేక గ్రామాలకు లింకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,మండల ఇన్చార్జి,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు,జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,సూరపల్లి శివాజీ,నందగిరి జగత్ కుమార్,జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,కొర్ర నరేందర్, నాయక్,బండమీది కిరణ్,చిలువేరు వెంకటేష్,సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,సుర్వి వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు జక్కర్తి నరసింహ,నర్రి లక్ష్మీనరసింహ,కోడూరి బీరయ్య,జర్పుల వినోద్ కుమార్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,ఉప్మాగుల గిరిబాబు గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,గుండె మల్లేష్ యాదవ్,నెల్లికంటి శ్రీశైలం గంజి సునీల్,ముక్కెర్ల లింగస్వామి యాదవ్,పాలకూర్ల లింగస్వామి గౌడ్,అంతటి వెంకటేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి సురేష్ గౌడ్ గోధుమ గడ్డ జంగారెడ్డి,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,గోధుమగడ్డ జంగారెడ్డి,గుండు జంగయ్య గౌడ్,సుర్వి నరేష్ గౌడ్,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,వంటల లింగస్వామి యాదవ్,సాయి గౌడ్,బిజెపి మండల పదాధికారులు శక్తి కేంద్రాల ప్రబారీలు మరియు ప్రముఖ్ లు,బూత్ అధ్యక్ష,కార్యదర్శులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బడిబాట ర్యాలీ



నేరేడుచర్ల జూన్ 7(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల, అన్నీ వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ చిన్నారులను చేర్పించాలని నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించినట్లు వివరించారు. విద్యార్థులకు అహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. పైసా ఖర్చులేకుండా డిజిటల్ బోర్డుల ద్వారా కార్పొరేట్ విద్యను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, జానకిరాములు, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నాగమణి, బానుమతి, బాలు, యాదగిరి, కట్టా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై అవగాహన ర్యాలీ



నేరేడుచర్ల, జూన్ 7(నిజం చెపుతాం న్యూస్): మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని దాని కోసం కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 6, 10 వార్డుల్లో వార్డులలో తడి చెత్త- పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా తడిచెత్త- పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య వాహనలు వచ్చిన సమయంలో దాంట్లో వేయాలని కోరారు. వాటర్ ట్యాంకుల ద్వారా సప్లై చేసే వాటర్ని క్లోరిన్ టెస్టులు చేసి పరిశీలించారు. అనంతరం ఈ వార్డులలో మురుగు కాల్వలు పూడిక తీసి నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, రిటైర్ట్ ఉద్యోగి పూర్ణచంద్రా రెడ్డి, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి నియామకం




నేరేడుచర్ల జూన్ 7(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల బీజేపీ పట్టణ కార్యాలయంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం జరిగినది. ఇట్టి సమావేశంకి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి హాజరు అయ్యి పట్టణ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది ఉపాధ్యక్షులుగా కాంపెల్లి నారాయణరెడ్డి, ఎడ్ల నాగమణి, జూలూరి అశోక్, గంధం శావయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, కార్యదర్శులుగా బుస్సా విమల, గుంజ అరుణ, పొలిశెట్టి కిరణ్, పగిడిమర్రి వాసు, కోశాధికారిగా రాచకొండ శ్రీనివాసు ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేరేడుచర్ల మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలు గెలుస్తామని సూచించారు, ఈనెల 17 నుండి 21 యోగా డే పాటించాలని సూచించారు, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం అద్భుతమైన విజయం అందించారని కొనియాడారు.

రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ నరేందర్ రెడ్డి,
సంఘటనా సంరచనా ప్రభారి శోభారెడ్డి,సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి రమేష్, ఉరిమల్ల రామూర్తి, నమ్మోజు శ్రీరాములు, నాయకులు కృష్ణవేణి, ఎడవెల్లి సైదిరెడ్డి, రఘునాథరెడ్డి ,దేవిరెడ్డి నాగిరెడ్డి, మధు, సైదులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండగ



హుజూర్ నగర్ జూన్ 7 నిజం చెపుతాం న్యూస్:
త్యాగానికి ప్రతికే ఈ బక్రీద్ పండుగ
దీనిని ఈద్-ఉల్-ఆధా అంటారు
ఈద్గా వద్ద కు వచ్చిన అధికారులు పోలీసులు ముస్లిమ్స్ కి పండగ శుభాకాంక్షలు తెలిపినారు
ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన చేసిన ముస్లిం సోదరులు, ముస్లింల మతపెద్ద ముఫ్తి మొహమ్మద్ గౌస్ ఉద్దీన్
ఈ సందర్భంగా బక్రీద్ పండగ యొక్క విశిష్టతను వివరించారు
ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే..
ఈ బక్రీద్ పండుగ అంకితమైన త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటారు అని ఆయన అన్నారు
బక్రీద్ పండుగ ప్రాముఖ్యత
ప్రవక్త ఇబ్రహీం త్యాగం
బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం దేవునికి విధేయత చూపడానికితన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి సిద్ధపడటం ద్వారాలి దేవుని ఆజ్ఞకు విధేయత చూపినందుకు గుర్తుగా జరుపుకుంటారు
దైవ భక్తి
ఈ పండుగ దేవుని పట్ల భక్తిని,త్యాగం మరియు దాతృత్వాన్ని సూచిస్తుంది
ఖుర్బానీ
బక్రీద్ పండగ సందర్భంగా ముస్లింలు మేకపోతులు,లేదా గొర్రె పొడేళ్లు ను ఖుర్బానీ చేస్తారుఅంటే దేవుని ఆజ్ఞనులి అనుసరించి బలి ఇస్తారుఈ ఖుర్బానీ చేసిన మాంసాన్ని పేదలకు పంపిణీ చేస్తారు
దాతృత్వం:
బక్రీద్ పండుగ దాతృత్వానికి కూడా ప్రసిద్ధి.పేదలకు,నిరుపేదలకు సహాయం చేయడం,వారికి ఆహారం అందించడం ద్వారా దాతృత్వాన్ని చాటుకుంటారు అని ముఫ్తి మొహమ్మద్ గౌసుద్దీన్ తెలిపారు
స్నేహభావంతో
బంధువులు, స్నేహితులు, మిత్రులు అందరూ ఒకచోటకి వచ్చి ఒకరితో ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు
ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి.అజీజ్ పాషా,
ఎం ఏ అబ్దుల్ మజీద్ భాయ్,బాజీ ఉల్లా,ఎస్.కె మన్సూర్ అలీ ఎస్.కె. బిక్కన్ సాబ్,ఎస్కే సైదా, రహమతుల్లా,జాంగిర్,సిరాజ్,రఫీ
సలావుద్దీన్,మోహిన్,సద్దాం, సలీం బాబా,ఖయ్యూమ్,రసూల్,రహీం, మజీద్,నాగుల్ మీరా,రోహిత్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి...




పాలక వీడు జూన్ 7 నిజం చెపుతాం న్యూస్ :
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు సృజన అన్నారు. శనివారం గుండ్ల పహాడ్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత యూనిఫామ్ ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.
మంచి బోధనా సిబ్బందితో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్నామని కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడి మంచిర్యాంకులు సాధిస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఎందరో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని ప్రతి గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి బడి బయట ఉన్న బడి పిల్లలందరినీ బడిలో చేర్పించాల్సినబాధ్యతను తీసుకోవాలని, క్రీడా సాంస్కృత కార్యక్రమాలు కూడా శిక్షలు ఇచ్చేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని చదువు ఎంతో ముఖ్యమని చదువు వలనే భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని భావించిన ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల సర్వే విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆ సదుపాయాలు సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ ఎం ఎం ఎస్ లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన బాదంపల్లి పాఠశాల !




జన్నారం , జూన్ 07 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బాదంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు జాతీయ ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు జన్నారం మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయ్ కుమార్ , పాఠశాల హెచ్ ఎం జాడి ప్రభాకర్ లు తెలిపారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరంకు 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు 48 వేల రూపాయల స్కాలర్షిప్ వస్తుందని అన్నారు. పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఎంపిక కావడానికి , పాఠశాలను జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపడానికి తమ వంతు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ స్వప్న , మరియు విద్యార్థుల పోషకులు , గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో భారీ అగ్ని ప్రమాదం !



జన్నారం , జూన్ 07 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో గల రైతు జునుగురు వెంకటస్వామి కి సంబంధించిన ఫామ్ హౌస్ లో భారీగా మంటలు చెలరేగాయి.విషయం తెలుసుకున్న ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. మంటలు భారీగా వ్యాపించడంతో సిబ్బంది ఆర్పడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. ఆ షెడ్డులో ఉన్న మల్బరీ వేప పూర్తిగా కాలిపోయిందని వెంకటస్వామి వాపోయారు. రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు జునుగురు వెంకటస్వామి తెలిపారు.

## అంతరాలు లేని విద్యా విధానం రావాలి




ఇచ్చోడ (నిజం చెపుతాంన్యూస్):తెలంగాణ రాష్ట్రంలో పేద ,ధనిక అనే తారతమ్యం లేకుండా అందరూ పిల్లలు ఒకే చోట కలసి చదువుకునే విద్యా విధానం రావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచే ఉద్దేశంతో చేపట్టిన ప్రచార జాత శనివారం ఇచ్చోడకు చేరుకున్నది. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలకు పంపించవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తేవాలని చూడ మండలకోరారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాదేశ్యం, టి ఎన్ యుయాఫ్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కె. కిష్టన్న వి .అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.శ్యాంసుందర్, ఇచ్చోడ మండల బాధ్యులు యం. రాజేందర్, ఇ. భూమన్న, ఆర్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులను కలిసిన కాల్వ ఆలయ పాలకవర్గం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 07 (నిజం చెపుతాం):
దిలావర్ పూర్ మండలం కాల్వ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పాలకవర్గం శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. చైర్మన్ మహేందర్, ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని నూతన పాలకవర్గానికి సూచించారు.

## శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు



కుమ్మరి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 07(నిజం చెపుతాం):
జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. కూల్చివేతకు అనుమతులు తీసుకున్నప్పటికీ, ఇటీవలి వర్షాల కారణంగా ఆలస్యమైందని వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారని, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, ప్రమాదం లేకుండా క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల శిథిల భవనాల కూల్చివేతకు రోడ్లు, భవనాల శాఖ నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని తక్షణమే కూల్చివేత ప్రక్రియ చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భద్రతాయుత వాతావరణంలో చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.

## బక్రీద్ సందర్భంగా పటిష్ఠ బందోబస్తు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 07 (నిజం చెపుతాం):
శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల జిల్లాలోని పలు ప్రాంతాల్లో శాంతి భద్రతలను దగ్గరుండి పర్యవేక్షించారు ముఖ్యంగా భైంసా పట్టణం లోని ఈద్గా లను మసీదు లను సందర్శించి శాంతి భద్రతల విషయం లో ఏ మాత్రము లోటు పాట్లు లేకుండా చూసుకున్నారు చిన్నారులను,మత పెద్దలలను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియ జేశారు.
జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అంతటా ప్రశాంతంగా ఉండే విధంగా చూసుకున్నారు.ట్రాఫిక్ మరియు పలు అంశాల గురించి పోలీస్ అధికారులకు క్షుణ్ణంగా ఎస్పీ వివరించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎస్పి రాజేశ్ మీన,భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్,ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్,క్రిష్ణ, గోవర్ధన్,గోపీనాథ్,డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఆర్ ఐ.రామ్ నిరంజన్,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు,డాగ్ స్క్వాడ్ బృందం ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

## దేశహితం కోసం ప్రధాని మోదీ ఎన్నో మార్పులు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 07 (నిజం చెపుతాం):
దేశహితం కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన 11సంవత్సరాల పాలన లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్అన్నారు.శనివారం భైంసా పట్టణం లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మోదీ 11 సంవత్సరాల పాలన పై ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడారు. నోట్ల రద్దు చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయం తో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ను చిన్నభిన్నాం చేసిన ఘనత మోదీ దే నన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాన్ని గజ గజ లాడించమన్నారు. ఒకే చట్టం ఒకే దేశం నినాదం తో 370 ఆర్టికల్ ను రద్దు చేయడం జరిగిందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయన్నారు. కేంద్రం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా ముందుకు సాగాలన్నారు. అనంతరం 11సంవత్సరాల పాలన ప్రోగ్రాం కన్వీనర్ గా ఎన్నికైనా ముల్లవార్ అనిల్, కో కన్వీనర్ బండారి దిలీప్ ను శాలువ తో సత్కరించారు. కార్యక్రమం లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుపోతుల మల్లేష్,నాయకులు గాలి రవి,తుమ్మెల్ల దత్తాత్రి తదితరులు ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### నేరడిగొండ పట్టణ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



ఇచ్చోడ జూన్ 07,(నిజం చెపుతాంన్యూస్) భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఆయనతో పాటు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



తలమడుగు జూన్ 07(నిజం చెపుతాం ప్రతినిధి): దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం లో భాగంగా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామం లో బీజేవైఎం మండల అధ్యక్షులు దాతజీ కిరణ్ మొక్కలను నాటడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పర్యావరణ హితం కోరి ప్రధాన మంత్రి పిలుపు ను అన్ని వర్గాల ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది అని చెట్లే మనిషి తో పాటు సమస్త జీవరాశులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత దానిని ఎవ్వరు మరువొద్దు అని తెలిపారు ఈ కార్యక్రమం లో మ్యానాల్వార్ మల్లన్న కోరండ్ల పురుషోత్తం పూలవేణి గణేష్ గారు పాల్గొనడం జరిగింది.

## ఆదిలాబాద్ జిల్లా అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశం



అదిలాబాద్,జూన్ 07, (నిజం చెబుతాం న్యూస్): మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు అదిలాబాద్ జిల్లాను ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయడం కోసం నూతనంగా నియమించిన జిల్లా ఇంచార్జి , కల్వల శరత్ మాదిగ .. కో ఇంచార్జి బిక్కి మురళీకృష్ణ మాదిగ గార్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..
అనుబంధ సంఘాల గ్రామ, మండల కమిటీలను నిర్మాణం చేసే విధంగా భవిష్యత్ కార్యాచరణ పై తీర్మానం చేయడం జరిగింది... 2025 సంవత్సరంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధించిన, మరియు మన ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా, మన జాతికి దక్కిన గౌరవంగా భావిస్తూ,..
జులై 07 ,2025 కు ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను గ్రామస్థాయి నుంచి పునర్నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా జులై 07 ఎంఆర్పిఎస్ ఆవిర్భవించిన సందర్భంగా, మరియు మన అధినేత గౌరవ శ్రీ మందకృష్ణ మాది గారు పుట్టినరోజు శుభ సందర్భంగా జులై 07న ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణతో పాటు సబ్బండ కులాల ఎమ్మార్పీఎస్ శ్రేయోభిలాషులు, అని వర్గాల ప్రజలను కలుపుకొని పండగ వాతావరణంలో జెండా ఆవిష్కరణ జరపాలని తీర్మానించనైనది, రేపటినుండి జిల్లా ఇన్చార్జి కోయిన్చార్జితో పాటు, మండల ఇన్చార్జి కో ఇన్చార్జి గ్రామాలకు వెళ్లి గ్రామస్థాయి కమిటీలను బలోపేతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది.. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కాంబ్లీ బాలాజీ , శ్రీరాముల రాజక్క, వినయ్ సాగర్, బడుగు గంగయ్య, ఎల్లన్న, ఆరేపల్లి గణేష్, రాంప్రసాద్, జీల్లపల్లి నవీన్, మధుకర్, కాష్పాక విష్ణు, పసుల వేణు, మడిపల్లి మనోజ్, పోచన్న, స్వామి, రాకేష్, బాలాజీ, నారాయణ, సూర్యప్రసాద్, రాచర్ల శరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, జూన్ 7 (నిజం చెపుతాం):
ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ బిజెపి నాయకులతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టత్మకమైన ప్రాజెక్ట్ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఫనీంద్ర మీడియా తో మాట్లాడుతూ ల్యాండ్ అక్విజిషన్ కాంట్రాక్టు లోపాలు వల్ల జరిగిన జాప్యం తో ప్రజలు చాల ఇబ్బంది పడ్తున్నారని , ఆర్ ఎన్ కన్స్ట్రక్షన్ గాయత్రి కన్స్ట్రక్షన్ వారు ఇరువురు
సంయుక్తన్గా చేస్తున్న ప్రాజెక్ట్ సైటును సందర్శించి ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ బంగారం తో మాట్లాడి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తయేలా చూడాలని సూచించడం జరిగింది .అలాగే ఎలివేటెడ్ కారిడార్ సంబంధించి మొత్తం 142 సిగ్మెంట్లు ఉన్నాయని ఇప్పటివరకు 48సిగ్నెంట్లు మాత్రమే పూర్తయ్యాయని అన్నారు ఈ సందర్భంగా ప్రాజెక్టు సంబంధించిన వివరాలు ప్రాజెక్టు మేనేజర్ అశోక్ బంగారం సేఫ్టీ మేనేజర్ శ్రీకాంత్ విషయాలు తెలియజేశారు కారిడార్ పనులు వేగవంతం పై క్లుప్తంగా రిపోర్ట్ తయారుచేసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి అందజేయడం జరుగుతుందని ఫనీంద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జూలూరి శ్రీధర్ గుప్తా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మద్దెల పద్మ అడెపు రమేష్ గురువయ్య లక్ష్మణ్ సతీష్ గౌడ్ రాజు చారి నితీష్ అభిరామ్ శ్రీనివాస్ వెంకట్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జగ్గారెడ్డి మహేష్ కుమార్ కమెడియన్స్ ల పోటాపోట



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్,జూన్ 7,(నిజం చెపుతాం):
కాంగ్రెస్ పార్టీలో వారి వెన్నుపోట్లకే గురైన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి జీవితంలో అనేక సార్లు పోటీ చేసిన గెలుపు ముఖం చూడని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు మంత్రివర్గంలో స్థానం కోసం ఇతర అంశాల్లో ప్రాధాన్యత కోసం ఈటెల లాంటి ఉద్యమకారున్ని విమర్శించడం సిగ్గుచేటు తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సొంత కుమారుడు కేటీఆర్ అయితే దత్తపుత్రుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు పీసీసీ చీఫ్ గా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉత్తుత్తి డ్రామాలతో హైకోర్టులో దాదాపు 12 అంశాలపై పిల్స్ వేయడం జరిగింది నేడు స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయా అంశాలను ఆయన విచారించవచ్చు, అవినీతిని బయటికి తీయవచ్చును,కానీ ప్రజల్ని ఎల్లప్పుడూ మభ్యపట్టే తన సహజ నైజంతో ఆయా అంశాలపై ఇప్పటికీ నోరు మెదపడం లేదు ముఖ్యంగా కెసిఆర్ కుటుంబ సన్నిహితుల నిర్మాణ కంపెనీలపై గతంలో ఒంటి కాలిపై లేచిన రేవంత్ రెడ్డి నేడు ఒంటికన్ను రాక్షసుడిగా మిగిలి పోయాడు ఎన్నికల కన్నా ముందు రింగ్ రోడ్డు నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు సంస్థకు అప్పజెప్పితే విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి ఇవ్వాలా ఆ ఊసే ఎత్తడం లేదుముఖ్యమంత్రి హోదాలో చిట్ చాట్ ల పేరుతో గత ప్రభుత్వము అవినీతిని తవ్వితే ఇప్పుడు ప్రాజెక్టుల నిర్మాణము ఇబ్బందులు తలెత్తాయని రేవంత్ రెడ్డి ఎప్పుడో కేసీఆర్ ను బయటపడేయడం జరిగింది.

## వడివడిగా సాగుతున్న ఉప్పల్ కురుమ సంఘం పనులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్,జూన్ 7 ( నిజం చెపుతాం ):

ఉప్పల్ లోని భరత్ నగర్ లో రూ.30 లక్షలతో చేపడుతున్న ఉప్పల్ కురుమ సంఘం రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.
ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం పనులను ఉప్పల్ కురుమసంఘం నాయకుల తో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ ,వెలుగు గుట్ట దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ ,సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ, సంగం నాయకులు బట్టికిరి బీరప్ప ,కురుమ యువత అధ్యక్షులు ముత్యం గారి రాకేష్ కురుమ ,మహిళా అధ్యక్షురాలు బండారు మంజుల , సోము బాలమణి కురుమ ,మోటే నరసింహ కురుమ లతా గొరిగే లలిత బట్టికిరి కుమార్ గొరిగే మహేష్ కురుమ బర్ల బాలరాజ్ అడ్వకేట్ సోము బాలకృష్ణ బచ్చా రాము గొరిగే శివాజీ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

### – ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, జూన్ 7 ( నిజం చెపుతాం):
భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## టీపీసీసీ చీఫ్‌ను కలిసిన పరమేశ్వర్‌రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, జూన్ 7,(నిజం చెపుతాం):
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కలిశారు. పరమేశ్వర్‌రెడ్డితో పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి శనివారం మహేష్‌కుమార్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలను చర్చించడం జరిగింది. అనంతరం అందరూ కూడా అల్పహారం చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నిజం చెపుతాం):-
జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. డిఏచ్ఎంఓ డాక్టర్ రాజశ్రీ హాజరై మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామ, వార్డు పరిధిలో వివిధ శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆశాలు, ఎ ఎం డబ్ల్యూ లు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.

## యోగాతో ఆరోగ్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నిజం చెపుతాం):-
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ కలెక్టరేట్ అధికారులకు, ఉద్యోగులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎంహెచ్ఓ రాజశ్రీ హాజరై ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉద్యోగుల మానసిక ఒత్తిడి నివారణకు యోగా చక్కటి మార్గమని తెలిపారు. జిల్లాలో 16 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

### డిప్యూటీ డైరెక్టర్ను కలసిన క్రీడా ప్రతినిధులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నిజం చెపుతాం):-
నిజామాబాద్ కు చెందిన పలువురు సీనియర్ క్రీడాకారులు, కోచ్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. బాసర పర్యటనలో భాగంగా వారిని కలిసి సత్కరించారు. జిల్లాకు క్రీడా సమస్యల విషయంలో ఏ సహాయం కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోచ్ మీసాల ప్రశాంత్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## బందోబస్తును పరిశీలించిన సీపీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నిజం చెపుతాం):-
బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బందోబస్తును పరిశీలించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్ట బందోబస్తును పర్యవేక్షించారు. ప్రధానంగా నిజామాబాద్లోని శాంతి నగర్, బోధన్లోని నర్సి రోడ్డు ఈద్గాలు వద్ద తనిఖీ చేశారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నిజం చెపుతాం):-
నిజామాబాద్ నగరంతో పాటు నియోజకవర్గ పరిధిలో శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి.
ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్ద నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పండుగ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్దకు ముస్లింలు తరలివెళ్లారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ, ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా ఈ పండుగ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## నాగురావ్ నామాజీ కు ఘన సన్మానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 07 (నిజం చెపుతాం):
ఉమా మహేశ్వర దేవాలయంలో రాష్ట్ర బిజెపి నాయకుడు నాగు రావ్ నామాజీ కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అర్చకులు శాలువ తో సత్కరించి ఆశీర్వాచనాల తోపాటు ప్రసాదాన్ని అందించారు. ఈసందర్భంగా నాగురావ్ నామాజీ మాట్లాడుతు దేశప్రజలతోపాటు వర్షాలు సమృద్ధిగాకురిసి పాడి పంటలతో పిల్లపాపలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించామని తెలిపారు. ఈకార్య క్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు మంగ్య నాయక్ న్యాయవాది ప్రవీణ్ కుమార్ రవికుమార్ నామజీ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 07 (నిజం చెపుతాం):
నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు హాలులో పోలీస్ ఆఫీసర్స్ తో సమావేశం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వింధ్య నాయక్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాయమూర్తి తెలిపారు. నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న మరియు ఇదివరకు ఇచ్చిన 6500 కేసులను టార్గెట్ దృష్టిలో పెట్టుకొని ఎన్ని కేసులను డిస్పోసల్ అయినాయని అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన టార్గెట్ ను కేసులని డిస్పోజల్ చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ లో చర్యలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను, ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా అని ఆరా తీశారు. పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ అదాలత్ లో డిస్పోజల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో సీఐ శివ శంకర్, పోలీస్ అధికారులు , లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య, కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## డాక్టర్ రాంబాబు ఆశయాలను కొనసాగిద్దాం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 07 (నిజం చెపుతాం):
విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు దివంగత కీర్తిశేషులు డాక్టర్ రాంబాబు ఆశయాలను కొనసాగిద్దామని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు భోజన పల్లి నరసింహమూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ లో శుక్రవారం సాయంత్రం డాక్టర్ రాంబాబు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనతి కాలంలోనే నారాయణపేట జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువచ్చాడని కొనియాడారు. హిందూ ధార్మిక కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ నారాయణపేట జిల్లాలో హిందుత్వాన్ని ప్రతి గడపకు చాటి చెప్పారన్నారు. ఆయన చివరి వరకు కూడా హిందూ ధర్మం కోసం పనిచేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడదామన్నారు. డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ రాంబాబు మాట్లాడుతూ తన భర్త ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సభా వేదిక నుంచి కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పరాయితం లక్ష్మీనారాయణ, ఏమి రెడ్డి శ్రీనివాసరెడ్డి, కన్న శివకుమార్, పగడాకుల బాలస్వామి, డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, మ్యాడమ్ ప్రభాకర్, కుంటి ఎల్లప్ప, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు, మాతృ భూమి సంస్థ నిర్వహకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 07(నిజం చెపుతాం):
నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చాకలి విట్టల్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 54,000 రూపాయల చెక్కును తస్లీమ్ బేగం గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను సన్మానించి ఈద్ ముబారక్ తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్,మాజీ సర్పంచ్ కుమ్మరి సిద్దు,రాజు,సురేష్,నర్సింలు యాదవ్,శ్రీకాంత్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 07 (నిజం చెపుతాం):
వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ అధికార సంస్థ సెక్రటరీ వి.రజిని సూచన మేరకు,వనపర్తి మండలం కాశినగర్ గ్రామంలో శనివారం నాడు గ్రామ ప్రజలకు జాతీయ లోక్ అదాలత్ కేసుల గురించి గ్రామ ప్రజలకు సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పారా లీగల్ వాలంటీర్లు మాట్లాడుతూ 14.06. 2024. వనపర్తి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. కావున గ్రామాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వనపర్తి. రాజీమార్గమే రాజమార్గం అంటూ ప్రతి ఒక్కరికి పాంప్లెట్ అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ లోక్ అదాలత్ తో అన్ని రాజీ పడదగిన కేసులు బ్యాంకు కేసులను, చెక్ బౌన్స్ కేసులను సివిల్ మరియు రాజీకి వీలైన క్రిమినల్ తగాదాలను, ట్రాఫిక్ చాలన్ కేసులను, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎక్సైజ్ కేసులను, ఇన్సూరెన్స్ కేసులను, చిట్ఫండ్ కేసులను, ఇరువర్గాలు రాజీ పడవచ్చని పారా లీగల్ వాలంటీర్లు చెప్పడం జరిగింది. మనకు టైం వృధా అవ్వదు డబ్బులు వృధా కావు, కావున ప్రజలందరినీ లోకా అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. ఎవరైతే కేసులు పెట్టుకుని కోర్టులో చుట్టూ తిరుగుతున్నారో వాళ్లకు చెప్పాలి. వాళ్లకు సత్వర న్యాయం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 07 (నిజం చెపుతాం):
బక్రీద్ పండగ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముస్లిం సహోదరులందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపురం లో గల ఈద్గా వద్దకు చేరుకుని అలై బలై ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగనిరతికి, సహనానికి, ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లిం సహోదరుల కుటుంబాలలో శాంతి నెలకొల్పాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ..



పాలేరు, జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్ ):
గోకినపల్లి గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం పై దేశం వ్యాప్తంగా ప్రజలు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం "జై బాపు,జై భీమ్,జై సంవిధాన్" నినాదంతో ముందడుగు వేస్తోందని తెలిపారు. గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని,దీని పై దేశ ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలన్నారు. అన్నివిధాలా మధిర నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వల్లనే సాధ్యం. సంక్షేమం లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గన్ని ముందంజలో ఉంచ్చారు. ఇంత అభివృద్ధి కార్యక్రమలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రలో పేదల కోసం పనిచేసిన పార్టీ ఇందిరమ్మ కుటుంబం, కాంగ్రెస్ పార్టీనే. పార్టీ నిర్మాణం, బలోపేతం అనేది భవిష్యత్ కార్యాచరణ కు చాలా అవసరం.పార్టీ ఆదేశాలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకంగా విధానాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, జోన్ ఇంచార్జ్ కందిమళ్ళ వీరబాబు, సామినేని వెంకటయ్య, పసుపులేటి దేవేందర్, రాంబాబు, ఝాన్సీ, వినోద్, మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



పాలేరు, జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్):
నేలకొండపల్లి మండలం శంకరగిరి తండా లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు స్థానిక నాయకుల తో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తుందని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, భాస్కర్, నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలు



పాలేరు, జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్ ):
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇళ్లని ది. 07-06-2025న పాలేరు నియోజకవర్గం. ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో మరికొన్ని ఇండ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది.అందులో భాగంగా గ్రామస్తులు వాళ్ల సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల నాయకులు సూదగాని ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు (పొంగులేటి అనుచరుడు) రమేష్ గునిగంటి, మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పుగండ్ల ప్రసాద్, మహిళా నాయకురాలు గన్నోజు గోవిందమ్మ ,గునిగంటి గాంధీ, జి రమేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పొంగులేటి ఆర్థిక సహాయం



పాలేరు జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్): ఎదులాపురం మున్సిపాలిటీ లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పది వేలు అందజేతమృతుల కుటుంబాలకు సహాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులు.ది:-07-06-2025 శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అలాగే స్థానిక నాయకులు ద్వారా పది వేల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారితో పాటు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, బండి. జగదీష్, కందుకూరు. వెంకట నారాయణ, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గోనె భుజంగ రెడ్డి, యాకోబు, పాండు, మహేష్, బానోత్ కిషోర్, దివ్య, అశోక్, రాజశేఖర్, కళ్లెం శేష్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులపై వివక్షత సరికాదు



భద్రాచలం జూన్ 7 (నిజం చెబుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మాల మహానాడు పట్టణ కమిటీ బర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఎంసి కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ తాము చేస్తున్న వృత్తిపట్ల నిబద్ధతతో పని చేస్తున్న దళిత జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆయన అన్నారు.ఆలయంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన కొంతమంది దళిత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసంమని ఆయన ప్రశ్నించారు. ఆలయంలో ఏదైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకోవాల్సిన అధికారులు మత ప్రాతిపదికన నోటీసులు పంపించి కక్షపూరిత వైఖరి అవలంబించడం మాల మహానాడు కమిటీ ఖండిస్తుందన్నారు. ఇటువంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## 2.70 కోట్లు నిధులు మంజూరు



భద్రాచలం జూన్ 7 (నిజం చెబుతాం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తురుబాక బ్రిడ్జి నిర్మాణం కొరకు 2.70 కోట్లు రూపాయలు నిధులు, కూనవరం రోడ్ లోని కరకట్ట మరియు నేషనల్ హైవే నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,కి భద్రాచలం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్ , బొంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళ రవి, చుక్కా సుధాకర్, చెగోండి శ్రీనివాస్, ఎండి జిందా, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని భాను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్



భద్రాచలం జూన్ 7 (నిజం చెబుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం పట్టణంలోబక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ ఈద్గా లోవేలాది మంది ముస్లిం సోదరులు శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.సహనం, త్యాగానికి ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండుగ అని వ్యాఖ్యానించారు. భారతదేశ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, మతసామరస్యాన్ని కలిగి ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. పహల్గాం ఘటన నిరసిస్తూ భద్రాచలంలో ముస్లిం సోదరులు ప్రదర్శించిన ఐక్యతను గుర్తు చేశారు. భారతదేశం లౌకిక దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, షఫీ, అజీమ్, సలీం, అక్బర్, సర్ఫరాజ్, అలీం ఖాన్, ఆలీ పాషా, మస్తాన్, నవాబ్,అక్బర్,రహీం,ముజమిల్,సలీం, కరీముల్లా,పాష, అసద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



బోనకల్,జూన్ 8, నిజం చెపుతాం:
బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బక్రీద్ (ఈద్-ఉల్-ఫితర్) వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆయన ముష్టికుంట్ల గ్రామంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా వాజిద్ నవాజును ఆచరించారు. ప్రత్యేక దువా ను పాటించారు. ప్రార్థన స్థలాల కు ముస్లిం సోదరులు చిన్నలు పెద్దలు అని తేడా లేకుండా పండగ రోజు కొత్త బట్టలతో బక్రీదు ప్రత్యేక నవాజ్ ను నిర్వహించారు. నవాజ్ అనంతరం ఒకరినొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆ లింగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ షేక్ శుక్రు అహ్మద్, షేక్ రఫీ, మదర్ సాహెబ్, నాగుల మీరా, ఇలియాస్, ఆదాం, రంజాన్, ఇబ్రహీం, బాబు, జానీ మియా, మస్తాన్, జాన్ పాషా టైలర్, మీరా సాహెబ్, ఖాసిం, అబ్దుల్, ఖాసీం సాబ్, చాంద్, జిలాని పాల్గొన్నారు.

## త్యాగానికి ,సహనానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్



వేములవాడ జూన్ 7 (నిజం చెపుతాం):బక్రీద్ పండుగ పర్వదినం శుభ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులంధరు బక్రీద్ పండుగను సుఖ సంతోషాలతో, భక్తి శ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగను జరుపుకోవాలని కోరుకుంటూన్నానని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.ఈ బక్రీద్ పండుగ భక్తి విశ్వాసానికి ప్రతీక మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని అందరు అనుసరించాలని ఆకాంక్షిస్తూ, అందరిలో స్నేహబావాన్ని కలిగించాలని నరేందర్ కోరుకుంటున్నానన్నారు. పేదల పట్ల జాలి,దయ,కరుణ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ పర్వదినం ఇచ్చే సందేశమని, ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పొలాస నరేందర్ ఆకాంక్షించారు.

## వేములవాడ బ్రాహ్మణ సత్ర నిర్మాణానికి 5లక్షల విరాళం



వేములవాడ జూన్ 07 (నిజం చెపుతాం ):వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, శంకరమఠం వెనుక నిర్మిస్తున్న నిర్మాణానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కీ.శే. మధు గుండయ్య జ్ఞాపకార్థం వారి భార్య మధులక్ష్మి కుమారులు డాక్టర్ మధు రాధాకిషన్ శర్మ మధు శ్రీనివాస్ శర్మ 5,00,000/- ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందించారు. వారికి వారి కుటుంబానికి బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం తరపున సత్రం నిర్వాహకులు, బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## రాజన్నను దర్శించుకున్న నాంది,ఉగ్రం సినిమాల ఫోటోగ్రఫీ సిద్ధార్థ్ ఎస్ జే - ప్రియాంక వర్మ భూపతి



వేములవాడ,జూన్ 07(నిజం చెపుతాం):దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వరస్వామివారిని శనివారం నాంది,ఉగ్రం సినిమాల డిఓపి (డైరెక్షన్ ఆఫ్ ఫోటోగ్రఫీ) సిద్ధార్థ్ ఎస్ జే - ప్రియాంక వర్మ భూపతి రాజు దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అర్చకులు మామిడిపెల్లి శరత్ కుమార్ నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామివారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్స్ తో మీ ముందుకు వస్తున్నట్లు చెప్పారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామం తన సొంత ప్రాంతమని వెల్లడించారు.

## ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల,ఫీజుల పేరుతో దోపిడీ



వేములవాడ జూన్ 07 (నిజం చెపుతాం):
ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ లో ప్రైవేట్ పాఠశాలలో దోపిడీ మొదలైందిని బుక్స్ పేరుతో 5000/- నుండి 12000/-వేల వరకు మరియు ఫీజుల పేరుతో దోపిడీ మొదలు పెట్టిందిని విద్యాశాఖ మాత్రం ఇంకా నిద్రలోనే ఉన్నారుని ఇప్పటికైనా కలెక్టర్ ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించి పర్మిషన్ మౌలిక వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.అమ్మకాల పన్నుల శాఖ వారు వెంటనే వేములవాడ పట్టణంలోని బుక్ సెల్లర్స్ తనిఖీ చేయాలిని వేములవాడ విద్యా అధికారి పట్టణంలో పుట్టగొడుగుల్ల వెలుస్తున్న పాఠశాలలు. పర్మిషన్ లేకున్నా అడ్మిషన్స్ తీసుకుంటు అధిక డబ్బులను వసూలు చేస్తున్నారు.వెంటనే ప్రతి పాఠశాల లో విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యను విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలిని మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు మీరు కట్టే ప్రతి రూపాయికి పూర్తి సమాచారం అడగాలని అన్నారు.వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో బుక్స్ అమ్ముతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుస్తున్నాయిని వాటి పై చర్యలు తీసుకోకపోతే బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామన్నారు.

## పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణ మహొత్సవం



**పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణ మహొత్సవంకు హాజరైన బిజెపి నాయకులు**

తంగళ్లపల్లి, జూన్7, (నిజం చెపుతాం): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణ మహొత్సవంకు హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు రోడ్డబోయిన గోపి బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, బిజెపి పార్టీ నాయకులు సుధాకర్, రాజేందర్, నెల్లుట్ల రమేష్, కాసుగంటి రాజు, చిందం నరేష్, సందీప్, జిల్లాల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల మల్లేశం, ఈసా నరసయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు



తంగళ్లపల్లి, జూన్ 7, (నిజం చెపుతాం): రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండల కేంద్రంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మధీన మజీద్ లో నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మన దేశంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ లా కలిసి మెలిసి శాంతి యుతంగా ఉండాలని కోరుకుంటూ నమాజ్ లో అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, మజీద్ కమిటీ అధ్యక్షులు కాసిం, హైదర్ బాబా, మౌలానా, అక్రమ్ రాజా, గౌస్ ఉద్దీన్, ఖలీద్, సలీం, చాంద్ మియా, ఇమామ్, బషీర్, మహమూద్, ఖలీల్, రఫిక్, ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## గోవదశాలలు మూసివేయాలి



**హిందూ సంఘాల ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**అక్రమంగా కోడెలను తరలించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి**

వేములవాడ,జూన్ 07 (నిజం చెపుతాం):
వేములవాడ పట్టణంలో గోవదశాలకు అక్రమంగా కోడెలను తరలించిన విషయంలో చట్ట ప్రకారం కేవలం రెండు కోడెలను మాత్రమే నిన్నటి రోజున కాపాడుకోవడం జరిగిందనీ, మిగిలిన నాలుగు కోడెల విషయంలో పూర్తిగా అక్రమ రవాణా జరిగిందని గోవదశాలకు కోడెలు తెచ్చిన వ్యక్తులపై పూర్తి విచారణ జరిపి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని పవిత్రమైన వేములవాడ పుణ్యక్షేత్రంలో గోవధశాలలు మూసివేయాలని వేములవాడ పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాలని హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో రేగుల సంతోష్ బాబు, గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, రేగుల రాజ్ కుమార్,మెరుగు లక్ష్మణ్, మైలారం శ్రీనివాస్,నందగిరి రాహుల్, కోరెపు వెంకటేష్,చిలువేరి పరుశరాం,బండి నరేష్,కిరణ్ హిందూ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## రూరల్ ఎస్సై అంజయ్యకు సన్మానం



వేములవాడ జూన్ 07 (నిజం చెపుతాం):చందుర్తి ఎస్ఐగా పనిచేసే వేములవాడ రూరల్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై బి, అంజయ్య ను శనివారం చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు లు శాలువాతో సన్మానించారు, చందుర్తి మండలం లో ఆరు మాసాలు ఎస్సైగా పనిచేసే శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్ తేజ చారి ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ అంబర్పేట్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా బీరెల్లి వినోద్ యాదవ్



అంబర్పేట్,జూన్07( నిజం చెబుతాం): భారతీయ జనతా పార్టీ ప్రెసిడెంట్ వినోద్ యాదవ్ పార్టీఅంబర్పేట్ డివిజన్ కు నియమించినట్లు డివిజన్ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పెద్దలు కాషాయ దళపతి కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కి, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌతమ్ రావు కి, సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి కి , మరియు డివిజన్ సీనియర్ నాయకులకు, పదాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీని అంబర్పేట్ డివిజన్లో మరింత క్రియాశీలకంగా అభివృద్ధి చేస్తానని ప్రజా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి నిరంతరం కృషి చేస్తానని
వినోద్ యాదవ్ తెలియజేశారు.

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ రేషన్ షాపుల వద్ద జాతర

**- కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ సన్నబియ్యం ప్రకటనతో జడ్చర్లల లో రేషన్ షాప్ వద్ద బారులు తీరిన లబ్ధిదారులు...**



జడ్చర్ల, జూన్ 7 (నిజం చెపుతాం): కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ కోటాను ప్రకటించడంతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రేషన్ షాప్ ల వద్ద లబ్ధిదారులు బారులు తీరారు. . ఈ క్రమంలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో మళ్లీ లభిస్తాయో లేదో అని జనాలు మాకుమ్మడిగా రేషన్ షాపుల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరుతున్నారు శాంతినగర్ లోని ఓ రేషన్ షాప్ వద్ద వందలాదిమంది రేషన్ షాప్ వద్ద క్యూలో నిలుచున్నారు. అయితే గత నాలుగు రోజుల నుంచి రేషన్ షాపు లో సన్న బియ్యం మూడు నెలలది ఒకేసారి ఇవ్వడంతో తొందరగా అయిపోతుంది. అని మళ్లీ దొరుకుతుందో లేదో అని లబ్ధిదారులు వేలాది సంఖ్యలో రేషన్ షాపుల వద్ద క్యూలో నిల్చోని సన్న బియ్యాన్ని తీసుకొని వెళుతున్నారు చివరికి రేషన్ షాపుల వద్ద జనాలు బారులు తీరడంతో పోలీసులు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓ పక్క పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రకటనలు చేసినప్పటికీని మరోపక్క లబ్ధిదారులు ఎగబడి క్యూలో నిలుచుంటున్నారు.

## ఆడకూతరు పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం...



రాజపూర్ జూన్7, (నిజం చెపుతాం):
రాజాపూర్ మండల కేంద్రంలో తాటికొండ వెంకటమ్మ కూతురు నందిని వాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డ
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచమళ్ల యాదగిరి, లింగం, భీమగల్ల నర్సిములు, దారా నాగరాజు, పల్లె నాగరాజు, భీమగళ్ళ శ్రీశైలం, గ్రామస్తులు మరియు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్ ని పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



జడ్చర్ల ,జూన్7, (నిజం చెపుతాం):
జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన సుదర్శన్ గౌడ్ తండ్రి ఇటీవలే మరణించడం జరిగింది ఇవాళ ఉదయం సుదర్శన్ గౌడ్ గారి నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వెళ్లి సుదర్శన్ గౌడ్ ని పరామర్శించడం జరిగింది ఎలా జరిగిందని వివరాలు తెలుసుకొని వారికి మరియు కుటుంబ సభ్యులకి మనోధైర్యం ఇవ్వడం జరిగింది అలాగే కుటుంబ సభ్యులయోగక్షేమాలు వివరాలు కనుక్కొని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

## మతాల మధ్య ఐక్యత ఎంతో గొప్పది



షాద్ నగర్ జూన్ 7(నిజం చెపుతాం):
మతాల మధ్య ఐక్యత ఈ ప్రపంచంలో ఎంతో గొప్పదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సర్వర్ పాషా ఆధ్వర్యంలో ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింలు, భీశ్వ కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి పలువురు ప్రముఖులు నాయకులు ఈద్ మిలాప్ లో ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. కృతుంగ బ్లాంకెట్ హాల్ ఆత్మీయ పలకరింపులతో, శాంతి సౌభ్రాతృత్వాల కలయికతో పులకరించి పోయింది. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కేవలం సంబరాలకే పరిమితం కాలేదు. విభిన్న సంస్కృతులు, మతాల మధ్య ఐక్యత ఎంత గొప్పగా ఉంటుందో చాటి చెప్పింది. మానవతా విలువలను మరింత పెంపొందించేలా స్ఫూర్తినిచ్చింది. శాంతి, ఐక్యత, మానవతా విలువలను కేంద్రంగా చేసుకున్న ఈ వేడుకకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ముబారక్ లాంటి కార్యక్రమాలు ఎంతో సఖ్యతను స్నేహాన్ని పెంచుతాయని ఆయన అన్నారు..

## సిపిఐ ఎమ్ ఎల్ న్యూడెమోక్రసీ నుండి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్‌లో చేరిక

రామగుండం జూన్ 7, (నిజం న్యూస్)
బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణానికి పనిచేయాలని పిలుపు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య.తేదీ: 07 జూన్ 2025 నాడు గోదావరిఖనిలో..టి యు సి ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశం అనంతరం సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి రాజేందర్, పుల్లూరి నాగభూషణం, బుషిపాక దేవయ్య, డివిజన్ కమిటీ సభ్యులు చిలక రాజు లు,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా లో చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని ఆహ్వానిస్తూ..పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించిన అనంతరం..సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ..ఈ దేశంలో ప్రజాపోరాటాలు మరింత బలంగా నిర్మించాల్సిన అవసరం ఉన్నది.ప్రజా పోరాటాలు వెల్లువలా వచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.వీరి చేరిక కోల్బెల్ట్ ప్రాంతంలో బలమైన కార్మిక ఉద్యమానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.ప్రజా పోరాటాలను కార్మిక పోరాటాలను




నిర్మించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్త నిర్మాణం కోసం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్,టి యు సి ఐకృషి చేస్తున్నది. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక రంగాన్ని ఐక్యం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐరాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం మార్త రాములు తూళ్ల శంకర్ పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మీ, పెండ్యాల ఓదెలు కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా ప్రారంభమైన బడిబాట కార్యక్రమం

ప్రారంభించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్.
మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 7, నిజం చెపుతాం న్యూస్.
జిల్లాలో లిబడిబాట కార్యక్రమంలి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లిమహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో లివివేకానంద విగ్రహం వద్ద బడిబాట ర్యాలీ జెండా ఊపిలి ప్రారంభించారు.బడి బాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు అధికారులు పాల్గొన్నారు. విద్యాశాఖ నిర్వహించిన ఈ ర్యాలీ విద్యాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించింది.లిమదర్ థెరిస్సా సెంటర్ వద్ద విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు.లి అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే సందేశాన్ని ఈ బడిబాట కార్యక్రమం ఇవ్వాలి"అని తెలిపినారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుపుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు



ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారం లతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . తెలంగాణ సంస్కృతిక సారథి బృందం సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన సౌకర్యాల గురించి వివరంగా పాటల ద్వారా పిల్లలను తల్లిదండ్రులను చైతన్యపరిచారు,ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు.ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిబాట ర్యాలీని విజయవంతం చేశారు.

## మా గూడును కూల్చ వద్దు

రామగుండం ఆర్ సి జూన్ 7, (నిజం చెపుతాం):
ప్రత్యామ్నాయం కల్పించండి.. బాధితుల అభ్యర్థన
గత 20 సంవత్సరాల నుండి మాతంగి కాంప్లెక్స్ ముందు గల సింగరేణి కాంపౌండ్ వాల్ పక్క స్థలంలో.. నివాసముంటున్న నిరుపేదలమైన మా గూడెం కూల్చగా.. వద్దంటూ మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.
స్థానిక ఎల్బీనగర్ లోని, సింగరేణి స్థలంలో ప్రభుత్వం నర్సింగ్ కళాశాల నిర్మించ తలపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని,ఈ నిరుపేద కుటుంబాలను వెంటనే తరలిపోవాలని, మునిసిపల్ అధికారులు జారీ చేయగా..పాత వస్తువులు,దుప్పట్లు, చీరలు తదితర వ్యర్థ సామాగ్రితో గుడారాలను ఏర్పాటు చేసుకొని గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తుండగా,వెంటనే వారిని ఈ ప్రాంతంలో కాల్ చేసి వెళ్లాలని ఆజ్ఞలు జారీ చేయడంతో..ఆ నిరుపేద కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.
నర్సింగ్ కాలేజ్ కళాశాల నిర్మాణం చేపట్టనున్న దృష్ట్యా ఈ స్థలం నుండి,తాము కాళీ చేయాలంటే ముందుగా తమకు ప్రత్యామ్నాయంగా స్థలము గానీ,పక్క గృహం గాని,ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను, బాధితులు మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.



## నూతనంగా ఎంపికైన సనత్ నగర్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సభ్యులు

సనత్ నగర్, జూన్ 7(నిజం చెప్తాం) సనత్ నగర్ డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం రోజు జరిగింది. డివిజన్ అధ్యక్షులు సిర్మనీ నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సనత్ నగర్ 970 లో జరిగిన సమావేశంలో మొదటగా మొక్కలు నాటి నాటిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షులు బూరుగుల శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొనీ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయానంద్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీశైలం గౌడ్, జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్, సీనియర్ నాయకులు వెళ్ళాల రామ్ మోహన్ , మరియు ఉమా, క్రాంతి కుమార్, మూల రవీందర్, సదాశివ యాదఎ. శ్రీనివాస్ రావు,సుమన్ కుమార్, చంద్ర కుమార్, నూతనగా ఎన్నికైన కమిటీ సభ్యులు సుధాకర్ ముదిరాజ్,సత్యనారాయణ, మురళీ కిషోం. ఐలయ్య, సప్న గుప్తా, మాధవి, విశ్వనాథ రెడ్డి, అశ్విని, లక్ష్మీ, మరియు డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు పాల్గొనారు.



## లియువ చైతన్య సైకిల్ యాత్ర కు సంఘీభావం తెలియజేసిన సిపిఎం నాయకులు పొన్నం, ఎస్సై పొదిలి వెంకన్న

బోనకల్, జూన్ 7, నిజం చెపుతాం:
ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మద్యం మొదలగు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న "యువ చైతన్య సైకిల్ యాత్ర"శనివారం 9వ రోజు బోనకల్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా వారికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం మండల కమిటీ, డివైఎఫ్ఐ మండల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారులి
బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారుదులకు అభినందనలు, సంఘీభావ సందేశం ఇచ్చారు,
డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగాని వెంకటేష్, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు చేదే వెంకటేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామకృష్ణ, బోనకల్ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, బూర్గుల అప్పచారి, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, గంగుల శివ, కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ యువజన సంఘం సహాయ కార్యదర్శి మల్లెల ఉపేంద్ర, అంబటి సంపత్, ఉప్పర గోపి, దారగాని కృష్ణ, కొమ్మినేని సీతారాములు, కిచోక యశ్వంత్ తదితరులు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారధులకు అభినందనలు, సంఘీభావం తెలియజేశారు.

## బిజెపి మండల సమావేశం

జడ్చర్ల జూన్ 7, (నిజం చెపుతాం):
భారతీయ జనతా పార్టీ రూరల్ మండల శాఖ మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది ఇటి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ సామల నర్సింహులు జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ మరియు మండల సీనియర్ నాయకులు రమేష్ జీ గా ఆవిర్భవిస్తూ సందర్భాలు అనేక సంక్షేమ విజయాలు ప్రజానీకానికి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది నరేంద్ర మోడీ గారు చేసిన అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కార్యకర్తలు చూడాలని మండల అధ్యక్షులు రామకృష్ణ తెలియజేశారు మరియు ఈ నెలలో నరేంద్ర మోడీ పథకాలను భారత ప్రధానిగా 11 సంవత్సరంలో పూర్తి అయిన సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామీణ ఇంటింటికి తెలియజేయాలని కోరారు ఇట్టి సమావేశంలో మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు కషన్నజిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్ మండల కోశాధికారి గౌరీ శంకర్ ఎస్టి మోర్చా మోహన్ నాయక్ శివకుమార్ గోపాల్ నాయక్ సుధాకర్ లింగం యాదగిరి తదితరులు మండల సమావేశంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను

ఏటూరునాగారం జూన్ 7: (నిజం చెపుతాం )
నల్గొండ జిల్లాలో నకిరేకల్ మండలం మంగళ పల్లి క్రీడా మైదానంలో ఈనెల 04 నుండి 06 తేదీల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ బాలికల టీం గోల్డ్ మెడల్ , వరంగల్ బాలుర టీం సిల్వర్ మెడల్ గెలుపొందారు.



ములుగు జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు జాడి.రాధిక గోల్డ్ మెడల్, ఎండి, ఇమ్రాన్, జాడి వాసు సిల్వర్ మెడల్స్.ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు అని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. వీరిని డాక్టర్ వరప్రసాదరావు, చిటమట రఘు, ఫారెస్ట్ అధికారి, వావిలాల నరసింహారావు, వావిలాల ఎల్లయ్య, ఎర్రళ్ల ఎల్లయ్య, వావిలాల స్వామి, సాంబశివరావు, గంపల నరసయ్య, దుర్గారావు, చందర్,తదితరులు అభినందించారు.

## మూడు నెలలకు ఒకేసారి ఇచ్చే కంట్రోల్ బియ్యం, కంట్రోల్ యజమానులకు వరంగా మారిందా?

బికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాకాల సందర్భంగా ప్రజల ఇబ్బందులను గుర్తించుకుని మూడు నెలల కోటాను విడుదల చేసింది.
బిఅయితే జిల్లా ఉన్నతాధికారులే కానీ, సంబంధిత అధికారులే కానీ ఈ కంట్రోల్లో పై అజమాయిషి లేకపోవడం వల్ల కంట్రోల్ యజమానులకు వరంగా మారిందా?



బిఇది నిజమే అనిపిస్తుంది. ఎందుకంటే ఒక్కొక్క రేషన్ కార్డు యజమానుల వద్ద నుండి కంట్రోల్ యజమానులు ముక్కు పిండి బియ్యంలో కోత పెడుతున్నారు. బిఇది సంబంధిత అధికారులకు తెలియదా? ఒకవేళ తెలిసే ఊరుకుంటున్నా రా?మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, పెనుగొండ రామారావు, జూన్ 7, (నిజం చెపుతాం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలోని కంట్రోల్ షాప్ యజమానులకు మూడు నెలలకు ఒకేసారి రేషన్ ఇవ్వడం వరంగా మారిందా?
చూస్తుంటే ఇది నిజమే అనిపిస్తుంది. మానుకోట పట్టణంలో సుమారు 40 పైచిలుకు కంట్రోల్ షాపులు కలవు. ఈ కంట్రోల్ షాపుల మీద అజమాయిషి చేసే అధికారులు లేకపోవడం, ఉన్న ఈ కంట్రోల్ షాపులను తనిఖీ చేయ క పోవడం వల్ల ఈ కంట్రోల్ షాప్ యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మూడు నెలలకు ఒకేసారి రేషన్ వీరికి విడుదల చేయడం వల్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్న వినియోగదారులకు ఇవ్వవలసిన బియ్యం నుండి కోత విధిస్తున్నారు. ఉదాహరణకు ఒక తెల్ల రేషన్ కార్డులు లో ముగ్గురు వ్యక్తుల పేర్లు ఉంటే వారికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం ఇవ్వాలి, 18. కిలోలు ఇవ్వాలి. కానీ18ఐ3=54 కిలోలు ఇవ్వాలి. 54 కిలోలు ఇవ్వ కుండా కేవలం 50 కిలోలు ఇచ్చి మిగతా నాలుగు కిలోలు ఇవ్వడం లేదు. ఇదేమిటని అడిగితే, ప్రభుత్వం నుండి మాకు వచ్చే బస్తాలలో ఒక్కొక్క బస్తాలో మూడు నుంచి నాలుగు కిలోలు తక్కువ వస్తున్నా యి, కాబట్టి మేం కూడా మీకు తక్కువ ఇస్తున్నాము. అని కార్డు హోల్డర్లను దబాయిస్తున్నారు. అంటే పట్టణంలో సుమారు 400 రేషన్ దుకానాల నుండి తీసుకునే రేషన్ వినియోగదారులు ఎంత పెద్ద మొత్తంలో నష్టపోతున్నారో ఊహించుకోవచ్చు. మరి వీరిని తనిఖీ చేసే అధికారులు ఎక్కడున్నారు, ఏమైపోయారు. ఈ విషయంలో మానుకోట తహసిల్దార్ కు "నిజం" ప్రతినిధి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. సంబంధిత అధికారి అలాగా! ఇప్పటివరకు ఈ విషయం మా దృష్టికి రాలేదు, చూస్తాం అని అనడం జరిగింది. కానీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు కానీ, తహసీల్దార్ కు సంబంధించిన సిబ్బంది కానీ ఏ ఒక్క కంట్రోల్ షాపును తనిఖీ చేసిన పాపాన పోలేదు. 3 నెలలై ఒకేసారి రేషన్ విడుదల చేస్తున్నప్పుడు సంబంధిత అధికారులు ఎంత ఎలర్ట్ గా ఉండాలి. ముగ్గురు వ్యక్తులు ఉన్న కార్డు హోల్డర్లకే నాలుగు కిలోలు మైనస్ చేస్తే ఇంకా ఎక్కువమంది ఉన్న రేషన్ కార్డుదారులకు ఎన్ని కిలోలు మైనస్ చేస్తారు. ఈ మూడు నెలల కోటాలో కంట్రోల్ యజమానులు ఎన్ని బియ్యం వెనుకేసుకుంటున్నా రో ఊహించవచ్చు కదా?. మరి వీళ్ళు చేసే మోసానికి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను దోచుకుంటున్న వీరి అన్యాయాలను అరికట్టేది ఎవరు? జిల్లా పాలనాధికారి జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ షాపులపై తనిఖీ చేపట్టి సంబంధిత వినియోగదారులను అడిగితే వాస్త వా లు తెలుస్తా యి. ఇప్పటికైనా సంబంధిత అధికారులను ఎలర్ట్ చేసి తనిఖీలు చేపడితే కంట్రోల్ షాప్ యజమానుల మోసాలు తెలుస్తాయి. ప్రజలను, ప్రభుత్వాన్ని ఎలా దోచుకుంటున్నారో సవివరంగా తెలుస్తుంది. మరి జిల్లా పాలన అధికారి ఇన్ టైంలో తనిఖీలు చేపట్టిస్తారో లేదో వేచి చూద్దాం.

## కళాకారుడు కొంరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

రామగుండం ఆర్ సి జూన్ 7, (నిజం న్యూస్):
పక్షవాతం తో బాధపడుతున్న కొంరయ్య ను పరామర్శించిన మద్దెల దినేష్
ప్రజా కళాకారుడు జనగామ గ్రామానికి చెందిన సంబొదుల కొంరయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో కోరారు.శనివారం ఆయన జనగామ లోని కొంరయ్య ఇంటికి వెళ్ళి పక్షవాతం తో బాధపడుతున్న,అతన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... సంబోదుల కొంరయ్య నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వాడని,చిన్న తనంలోనే ఆయన పోలియో తో తన కుడి కాలు పని చేయడం లేదని,ఐనప్పటికీ తన గళం తో ఎన్నో పాటలు పాడుతూ,ప్రజా నాట్య మండలి లో ఉంటూ జానపద గీతాలు, కార్మిక వర్గ పోరాట గేయాలు ఆలపించి ప్రజలను,కార్మికుల ను చైతన్య పరిచేవారని ఆయన అన్నారు.గత పది సంవత్సరాల కు పైగా తన కుటుంబ పోషణకు గోదావరిఖని సింగరేణి సూపర్ బజారు లో రోజు వారి కూలిగ పని చేస్తున్నారని ఆయన అన్నారు.దురదృష్టవశాత్తు గత రెండు నెలల క్రితం కొంరయ్య విధులు నిర్వహిస్తున్న సమయంలో అస్వస్థతకు గురయ్యారని,దీంతో అతనికి పక్షవాతం వచ్చి తన కుడి కాలు,చేయి పడి పోయాయని అన్నారు. దీంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని,మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రైవేటు హాస్పిటల్ కి వెళితే డాక్టర్ లు అతని కి ఆపరేషన్ చేశారని, దాదాపు నాలుగు లక్షల రూపాయల పైగా వైద్యం కోసం ఖర్చు చేయడం జరిగిందని,ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంటికే పరిమితం కావడం వల్ల అతను వైద్య ఖర్చులు, పోషణకు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమం లో కొంరయ్య కళా ప్రదర్శన ల్లో..ఎన్నో ఉద్యమ పాటలు పాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన లో పాలుపంచుకున్నారని ఆయన అన్నారు.నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సంబోదు కొంరయ్య ను రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే,పట్టణ ప్రజలు,వివిధ స్వచ్ఛంద సంస్థలు,మానవతా వాదులు,కళాకారులు ఆదుకోవాలని ఆయన కోరారు.ఇంకా పరామర్శించిన వారిలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## నూతనంగా ఎంపికైన సనత్ నగర్ డివిజన్ బీజేపీ

సనత్ నగర్, జూన్ 7(నిజం చెప్తాం) సనత్ నగర్ డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం రోజు జరిగింది. డివిజన్ అధ్యక్షులు సిర్మనీ నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సనత్ నగర్ 970 లో జరిగిన సమావేశంలో మొదటగా మొక్కలు నాటి నాటిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షులు బూరుగుల శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొనీ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయానంద్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీశైలం గౌడ్, జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్, సీనియర్ నాయకులు వెళ్ళాల రామ్ మోహన్ , మరియు ఉమా, క్రాంతి కుమార్, మూల రవీందర్, సదాశివ యాదవ్. శ్రీనివాస్ రావు,సుమన్ కుమార్, చంద్ర కుమార్, నూతనగా ఎన్నికైన కమిటీ సభ్యులు సుధాకర్ ముదిరాజ్,సత్యనారాయణ, మురళీ కిషోం. ఐలయ్య, సప్న గుప్తా, మాధవి, విశ్వనాథ రెడ్డి, అశ్విని, లక్ష్మీ, మరియు డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు పాల్గొనారు.



## భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్

**-ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు**
**మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసలా సీతారాములు**

పాలేరు జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్ ):భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసలా సీతారాములు పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## పలు ఇందిరమ్మ ఇండ్ల శంఖుస్థాపన శుభ కార్యంలో పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ

పాలేరు, జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్ ):
ది. 07-06-2025 న పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచెపల్లి గ్రామంలో ఏ ఐ సి సి అధిష్ఠానం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతా రాములు అధ్యక్షతన మండల నాయకులు మామిడి వెంకన్న 21 ఇండ్లకు ఘనంగా ఇండ్లకు శంఖుస్థాపన కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయింది.
ఈ కార్యక్రమంలో నాచెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్ర నాగాప్రసాద్, మాజీ ఎంపిటిసి మక్తల రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ, గణపరపు నరసింహారావు , సి పి యం. నాయకులు పొన్నం శివరాజు, నాచేపల్లి గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు చిలకల లింగయ్య, గ్రామ యస్టీ సెల్ నాయకులు లచ్చిరాము, పాలేరు యూత్ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు గట్టిగుండ్ల విజయ్, మరియు గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## లియువ చైతన్య సైకిల్ యాత్ర కు సంఘీభావం తెలియజేసిన సిపిఎం నాయకులు పొన్నం, ఎస్సై పొదిలి వెంకన్న

బోనకల్, జూన్ 7, నిజం చెపుతాం:
ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మద్యం మొదలగు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న "యువ చైతన్య సైకిల్ యాత్ర"శనివారం 9వ రోజు బోనకల్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా వారికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం మండల కమిటీ, డివైఎఫ్ఐ మండల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారులి
బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారుదులకు అభినందనలు, సంఘీభావ సందేశం ఇచ్చారు,డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగాని వెంకటేష్, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు చేదే వెంకటేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామకృష్ణ, బోనకల్ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, బూర్గుల అప్పచారి, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, గంగుల శివ, కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ యువజన సంఘం సహాయ కార్యదర్శి మల్లెల ఉపేంద్ర, అంబటి సంపత్, ఉప్పర గోపి, దారగాని కృష్ణ, కొమ్మినేని సీతారాములు, కిచోక యశ్వంత్ తదితరులు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారధులకు అభినందనలు, సంఘీభావం తెలియజేశారు.



## మహిళలకు స్వయం ఉపాధి అవకాశం

సోమాజిగూడ, జూన్ 7(నిజం చెప్తాం):సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ, న్యూ ఢిల్లీ నుండి మహిళలకు నర్సరీ టీచర్స్/ ఉద్యోగస్తురాలి గా మారేందుకు అవకాశం అందిస్తుంది, ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ , మహిళల స్వయం ఉపాధి పథకంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 100 ప్రీ-స్కూల్స్ ప్రారంభించే అవకాశాన్ని అందిస్తోంది. ఈ ప్రాజెక్టును గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి అమలు చేస్తూ, ప్రతి స్కూల్ కి రూ. 3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.
ఇంటర్మీడియట్, ఆపై చదివిన మహిళలకు ఈ ప్రాజెక్టులో భాగంగా ఉపాధి కల్పించ బడును,
ప్రీ-స్కూల్ టీచర్లు గా ఉద్యోగం ఇచ్చి, టీచర్ ట్రైనింగ్ ఇవ్వబడును, %ఖ+జ% ఆమోదిత విశ్వవిద్యాలయం నుండి సర్టిఫికేట్ ఇప్పించి, మీ స్వంత ప్రీ- స్కూల్ను ప్రారంబించ డానికి లేదా టీచర్ గా పని చేయాలని ఆసక్తి గల మహిళలు సంప్రదించవలసిన నెంబర్ : 7012403800.

## బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 08(నిజం చెపుతాం)
నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండగ సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం రోజు నారాయణఖేడ్ నీయోజక వర్గం లోని ముస్లిం సోదర్ సోదరీమణులకు ఈద్ ముబారక్ తెలియజేశారు..
అనంతరం మాజీ ఎమ్మెల్యే గారిని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు నవాబ్,దస్తగిరి, సలీం శాలువాతో సన్మానించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఐ ఎమ్ ఎల్ న్యూడెమోక్రసీ నుండి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్‌లో చేరిక

రామగుండం జూన్ 7, (నిజం న్యూస్)
బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణానికి పనిచేయాలని పిలుపు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య.తేదీ: 07 జూన్ 2025 నాడు గోదావరిఖనిలో..టి యు సి ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశం అనంతరం సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి రాజేందర్, పుల్లూరి నాగభూషణం, బుషిపాక దేవయ్య, డివిజన్ కమిటీ సభ్యులు చిలక రాజు లు,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా లో చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని ఆహ్వానిస్తూ..పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించిన అనంతరం..సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ..ఈ దేశంలో ప్రజాపోరాటాలు మరింత బలంగా నిర్మించాల్సిన అవసరం ఉన్నది.ప్రజా పోరాటాలు వెల్లువలా వచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.వీరి చేరిక కోల్బెల్ట్ ప్రాంతంలో బలమైన కార్మిక ఉద్యమానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.ప్రజా పోరాటాలను కార్మిక పోరాటాలను




నిర్మించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్త నిర్మాణం కోసం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్,టి యు సి ఐకృషి చేస్తున్నది. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక రంగాన్ని ఐక్యం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐరాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం మార్త రాములు తూళ్ల శంకర్ పెంద్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మీ, పెంద్యాల ఓదెలు కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా ప్రారంభమైన బడిబాట కార్యక్రమం

ప్రారంభించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్.
మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 7, నిజం చెపుతాం న్యూస్.
జిల్లాలో లిబడిబాట కార్యక్రమంలి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లిమహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో లివివేకానంద విగ్రహం వద్ద బడిబాట ర్యాలీ జెండా ఊపిలి ప్రారంభించారు.బడి బాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు అధికారులు పాల్గొన్నారు. విద్యాశాఖ నిర్వహించిన ఈ ర్యాలీ విద్యాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించింది.లిమదర్ థెరిస్సా సెంటర్ వద్ద విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు.లి అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, “ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే సందేశాన్ని ఈ బడిబాట కార్యక్రమం ఇవ్వాలి”అని తెలిపినారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుపుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు



ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారం లతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . తెలంగాణ సంస్కృతిక సారధి బృందం సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన సౌకర్యాల గురించి వివరంగా పాటల ద్వారా పిల్లలను తల్లిదండ్రులను చైతన్యపరిచారు,ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు.ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిబాట ర్యాలీని విజయవంతం చేశారు.

# మా గూడును కూల్చ వద్దు

రామగుండం ఆర్ సి జూన్ 7, (నిజం చెపుతాం):
ప్రత్యామ్నాయం కల్పించండి.. బాధితుల అభ్యర్థన
గత 20 సంవత్సరాల నుండి మాతంగి కాంప్లెక్స్ ముందు గల సింగరేణి కాంపౌండ్ వాల్ పక్క స్థలంలో.. నివాసముంటున్న నిరుపేదలమైన మా గూడెం కూల్చగా.. వద్దంటూ మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.
స్థానిక ఎల్బీనగర్ లోని, సింగరేణి స్థలంలో ప్రభుత్వం నర్సింగ్ కళాశాల నిర్మించ తలపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని,ఈ నిరుపేద కుటుంబాలను వెంటనే తరలిపోవాలని, మునిసిపల్ అధికారులు జారీ చేయగా..పాత వస్తువులు,దుప్పట్లు, చీరలు తదితర వ్యర్థ సామాగ్రితో గుడారాలను ఏర్పాటు చేసుకొని గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తుండగా,వెంటనే వారిని ఈ ప్రాంతంలో కాల్ చేసి వెళ్లాలని ఆజ్ఞలు జారీ చేయడంతో..ఆ నిరుపేద కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.
నర్సింగ్ కాలేజ్ కళాశాల నిర్మాణం చేపట్టనున్న దృష్ట్యా ఈ స్థలం నుండి,తాము కాళీ చేయాలంటే ముందుగా తమకు ప్రత్యామ్నాయంగా స్థలము గానీ,పక్క గృహం గాని,ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను, బాధితులు మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.



# నూతనంగా ఎంపికైన సనత్ నగర్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సభ్యులు

సనత్ నగర్, జూన్ 7(నిజం చెప్తాం) సనత్ నగర్ డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం రోజు జరిగింది. డివిజన్ అధ్యక్షులు సిర్మనీ నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సనత్ నగర్ 970 లో జరిగిన సమావేశంలో మొదటగా మొక్కలు నాటి నాటిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షులు బూరుగుల శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొనీ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయానంద్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీశైలం గౌడ్, జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్, సీనియర్ నాయకులు వెళ్ళాల రామ్ మోహన్ , మరియు ఉమా, క్రాంతి కుమార్, మూల రవీందర్, సదాశివ యాదఎ. శ్రీనివాస్ రావు,సుమన్ కుమార్, చంద్ర కుమార్, నూతనగా ఎన్నికైన కమిటీ సభ్యులు సుధాకర్ ముదిరాజ్,సత్యనారాయణ, మురళీ కిషోం. ఐలయ్య, సప్న గుప్తా, మాధవి, విశ్వనాథ రెడ్డి, అశ్విని, లక్ష్మీ, మరియు డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు పాల్గొనారు.



# లియువ చైతన్య సైకిల్ యాత్ర కు సంఘీభావం తెలియజేసిన సిపిఎం నాయకులు పొన్నం, ఎస్సై పొదిలి వెంకన్న

బోనకల్, జూన్ 7, నిజం చెపుతాం:
ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మద్యం మొదలగు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న “యువ చైతన్య సైకిల్ యాత్ర”శనివారం 9వ రోజు బోనకల్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా వారికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం మండల కమిటీ, డివైఎఫ్ఐ మండల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారులి
బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారుదులకు అభినందనలు, సంఘీభావ సందేశం ఇచ్చారు,
డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగాని వెంకటేష్, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు చేదే వెంకటేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామకృష్ణ, బోనకల్ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, బూర్గుల అప్పచారి, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, గంగుల శివ, కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ యువజన సంఘం సహాయ కార్యదర్శి మల్లెల ఉపేంద్ర, అంబటి సంపత్, ఉప్పర గోపి, దారగాని కృష్ణ, కొమ్మినేని సీతారాములు, కిచోక యశ్వంత్ తదితరులు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారథులకు అభినందనలు, సంఘీభావం తెలియజేశారు.

# బిజెపి మండల సమావేశం

జడ్చర్ల జూన్ 7, (నిజం చెపుతాం):
భారతీయ జనతా పార్టీ రూరల్ మండల శాఖ మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది ఇటి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ సామల నర్సింహులు జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ మరియు మండల సీనియర్ నాయకులు రమేష్ జీ గా ఆవిర్భవిస్తూ సందర్భాలు అనేక సంక్షేమ విజయాలు ప్రజానీకానికి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది నరేంద్ర మోడీ గారు చేసిన అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కార్యకర్తలు చూడాలని మండల అధ్యక్షులు రామకృష్ణ తెలియజేశారు మరియు ఈ నెలలో నరేంద్ర మోడీ పథకాలను భారత ప్రధానిగా 11 సంవత్సరంలో పూర్తి అయిన సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామీణ ఇంటింటికి తెలియజేయాలని కోరారు ఇట్టి సమావేశంలో మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు కషన్నజిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్ మండల కోశాధికారి గౌరీ శంకర్ ఎస్టి మోర్చా మోహన్ నాయక్ శివకుమార్ గోపాల్ నాయక్ సుధాకర్ లింగం యాదగిరి తదితరులు మండల సమావేశంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



# తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను

ఏటూరునాగారం జూన్ 7: (నిజం చెపుతాం )
నల్గొండ జిల్లాలో నకిరేకల్ మండలం మంగళ పల్లి క్రీడా మైదానంలో ఈనెల 04 నుండి 06 తేదీల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ బాలికల టీం గోల్డ్ మెడల్ , వరంగల్ బాలుర టీం సిల్వర్ మెడల్ గెలుపొందారు.



ములుగు జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు జాడి.రాధిక గోల్డ్ మెడల్, ఎండి, ఇమ్రాన్, జాడి వాసు సిల్వర్ మెడల్స్.ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు అని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. వీరిని డాక్టర్ వరప్రసాదరావు, చిటమట రఘు, ఫారెస్ట్ అధికారి, వావిలాల నరసింహారావు, వావిలాల ఎల్లయ్య, ఎర్రళ్ల ఎల్లయ్య, వావిలాల స్వామి, సాంబశివరావు, గంపల నరసయ్య, దుర్గారావు, చందర్,తదితరులు అభినందించారు.

# మూడు నెలలకు ఒకేసారి ఇచ్చే కంట్రోల్ బియ్యం, కంట్రోల్ యజమానులకు వరంగా మారిందా?

బికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాకాల సందర్భంగా ప్రజల ఇబ్బందులను గుర్తించుకుని మూడు నెలల కోటాను విడుదల చేసింది.
బిఅయితే జిల్లా ఉన్నతాధికారులే కానీ, సంబంధిత అధికారులే కానీ ఈ కంట్రోల్లో పై అజమాయిషి లేకపోవడం వల్ల కంట్రోల్ యజమానులకు వరంగా మారిందా?



బిఇది నిజమే అనిపిస్తుంది. ఎందుకంటే ఒక్కొక్క రేషన్ కార్డు యజమానుల వద్ద నుండి కంట్రోల్ యజమానులు ముక్కు పిండి బియ్యంలో కోత పెడుతున్నారు. బిఇది సంబంధిత అధికారులకు తెలియదా? ఒకవేళ తెలిసే ఊరుకుంటున్నా రా?మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, పెనుగొండ రామారావు, జూన్ 7, (నిజం చెపుతాం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలోని కంట్రోల్ షాప్ యజమానులకు మూడు నెలలకు ఒకేసారి రేషన్ ఇవ్వడం వరంగా మారిందా?
చూస్తుంటే ఇది నిజమే అనిపిస్తుంది. మానుకోట పట్టణంలో సుమారు 40 పైచిలుకు కంట్రోల్ షాపులు కలవు. ఈ కంట్రోల్ షాపుల మీద అజమాయిషి చేసే అధికారులు లేకపోవడం, ఉన్న ఈ కంట్రోల్ షాపులను తనిఖీ చేయ క పోవడం వల్ల ఈ కంట్రోల్ షాప్ యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మూడు నెలలకు ఒకేసారి రేషన్ వీరికి విడుదల చేయడం వల్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్న వినియోగదారులకు ఇవ్వవలసిన బియ్యం నుండి కోత విధిస్తున్నారు. ఉదాహరణకు ఒక తెల్ల రేషన్ కార్డులు లో ముగ్గురు వ్యక్తుల పేర్లు ఉంటే వారికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం ఇవ్వాలి, 18. కిలోలు ఇవ్వాలి. కానీ18ఐ3=54 కిలోలు ఇవ్వాలి. 54 కిలోలు ఇవ్వ కుండా కేవలం 50 కిలోలు ఇచ్చి మిగతా నాలుగు కిలోలు ఇవ్వడం లేదు. ఇదేమిటని అడిగితే, ప్రభుత్వం నుండి మాకు వచ్చే బస్తాలలో ఒక్కొక్క బస్తాలో మూడు నుంచి నాలుగు కిలోలు తక్కువ వస్తున్నా యి, కాబట్టి మేం కూడా మీకు తక్కువ ఇస్తున్నాము. అని కార్డు హోల్డర్లను దబాయిస్తున్నారు. అంటే పట్టణంలో సుమారు 400 రేషన్ దుకానాల నుండి తీసుకునే రేషన్ వినియోగదారులు ఎంత పెద్ద మొత్తంలో నష్టపోతున్నారో ఊహించుకోవచ్చు. మరి వీరిని తనిఖీ చేసే అధికారులు ఎక్కడున్నారు, ఏమైపోయారు. ఈ విషయంలో మానుకోట తహసిల్దార్ కు “నిజం” ప్రతినిధి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. సంబంధిత అధికారి అలాగా! ఇప్పటివరకు ఈ విషయం మా దృష్టికి రాలేదు, చూస్తాం అని అనడం జరిగింది. కానీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు కానీ, తహసీల్దార్ కు సంబంధించిన సిబ్బంది కానీ ఏ ఒక్క కంట్రోల్ షాపును తనిఖీ చేసిన పాపాన పోలేదు. 3 నెలలై ఒకేసారి రేషన్ విడుదల చేస్తున్నప్పుడు సంబంధిత అధికారులు ఎంత ఎలర్ట్ గా ఉండాలి. ముగ్గురు వ్యక్తులు ఉన్న కార్డు హోల్డర్లకే నాలుగు కిలోలు మైనస్ చేస్తే ఇంకా ఎక్కువమంది ఉన్న రేషన్ కార్డుదారులకు ఎన్ని కిలోలు మైనస్ చేస్తారు. ఈ మూడు నెలల కోటాలో కంట్రోల్ యజమానులు ఎన్ని బియ్యం వెనుకేసుకుంటున్నా రో ఊహించవచ్చు కదా?. మరి వీళ్ళు చేసే మోసానికి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను దోచుకుంటున్న వీరి అన్యాయాలను అరికట్టేది ఎవరు? జిల్లా పాలనాధికారి జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ షాపులపై తనిఖీ చేపట్టి సంబంధిత వినియోగదారులను అడిగితే వాస్త వా లు తెలుస్తా యి. ఇప్పటికైనా సంబంధిత అధికారులను ఎలర్ట్ చేసి తనిఖీలు చేపడితే కంట్రోల్ షాప్ యజమానుల మోసాలు తెలుస్తాయి. ప్రజలను, ప్రభుత్వాన్ని ఎలా దోచుకుంటున్నారో సవివరంగా తెలుస్తుంది. మరి జిల్లా పాలన అధికారి ఇన్ టైంలో తనిఖీలు చేపట్టిస్తారో లేదో వేచి చూద్దాం.


# కళాకారుడు కొంరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

రామగుండం ఆర్ సి జూన్ 7, (నిజం న్యూస్):
పక్షవాతం తో బాధపడుతున్న కొంరయ్య ను పరామర్శించిన మద్దెల దినేష్
ప్రజా కళాకారుడు జనగామ గ్రామానికి చెందిన సంబోదుల కొంరయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో కోరారు.శనివారం



ఆయన జనగామ లోని కొంరయ్య ఇంటికి వెళ్ళి పక్షవాతం తో బాధపడుతున్న,అతన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... సంబోదుల కొంరయ్య నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వాడని,చిన్న తనంలోనే ఆయన పోలియో తో తన కుడి కాలు పని చేయడం లేదని,ఐనప్పటికీ తన గళం తో ఎన్నో పాటలు పాడుతూ,ప్రజా నాట్య మండలి లో ఉంటూ జానపద గీతాలు, కార్మిక వర్గ పోరాట గేయాలు ఆలపించి ప్రజలను,కార్మికుల ను చైతన్య పరిచేవారని ఆయన అన్నారు.గత పది సంవత్సరాల కు పైగా తన కుటుంబ పోషణకు గోదావరిఖని సింగరేణి సూపర్ బజారు లో రోజు వారి కూలిగ పని చేస్తున్నారని ఆయన అన్నారు.దురదృష్టవశాత్తు గత రెండు నెలల క్రితం కొంరయ్య విధులు నిర్వహిస్తున్న సమయంలో అస్వస్థతకు గురయ్యారని,దీంతో అతనికి పక్షవాతం వచ్చి తన కుడి కాలు,చేయి పడి పోయాయని అన్నారు. దీంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని,మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రైవేటు హాస్పిటల్ కి వెళితే డాక్టర్ లు అతని కి ఆపరేషన్ చేశారని, దాదాపు నాలుగు లక్షల రూపాయల పైగా వైద్యం కోసం ఖర్చు చేయడం జరిగిందని,ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంటికే పరిమితం కావడం వల్ల అతను వైద్య ఖర్చులు, పోషణకు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమం లో కొంరయ్య కళా ప్రదర్శన ల్లో..ఎన్నో ఉద్యమ పాటలు పాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన లో పాలుపంచుకున్నారని ఆయన అన్నారు.నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సంబోదు కొంరయ్య ను రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే,పట్టణ ప్రజలు,వివిధ స్వచ్ఛంద సంస్థలు,మానవతా వాదులు,కళాకారులు ఆదుకోవాలని ఆయన కోరారు.ఇంకా పరామర్శించిన వారిలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా ఎంపికైన సనత్ నగర్ డివిజన్ బీజేపీ



సనత్ నగర్, జూన్ 7(నిజం చెప్తాం) సనత్ నగర్ డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం రోజు జరిగింది. డివిజన్ అధ్యక్షులు సిర్మనీ నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సనత్ నగర్ 970 లో జరిగిన సమావేశంలో మొదటగా మొక్కలు నాటి నాటిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షులు బూరుగుల శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొనీ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయానంద్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీశైలం గౌడ్, జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్, సీనియర్ నాయకులు వెళ్ళాల రామ్ మోహన్ , మరియు ఉమా, క్రాంతి కుమార్, మూల రవీందర్, సదాశివ యాదఎ. శ్రీనివాస్ రావు,సుమన్ కుమార్, చంద్ర కుమార్, నూతనగా ఎన్నికైన కమిటీ సభ్యులు సుధాకర్ ముదిరాజ్,సత్యనారాయణ, మురళీ కిషోం. ఐలయ్య, సప్న గుప్తా, మాధవి, విశ్వనాథ రెడ్డి, అశ్విని, లక్ష్మీ, మరియు డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు పాల్గొనారు.

# భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్

## –ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు
## మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసలా సీతారాములు

పాలేరు జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్ ):భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసలా సీతారాములు పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



# పలు ఇందిరమ్మ ఇండ్ల శంఖుస్థాపన శుభ కార్యంలో పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ

పాలేరు, జూన్ 07 ( నిజం చెపుతాం న్యూస్ ):
ది. 07-06-2025 న పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచెపల్లి గ్రామంలో ఏ ఐ సి సి అధిష్ఠానం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతా రాములు అధ్యక్షతన మండల నాయకులు మామిడి వెంకన్న 21 ఇండ్లకు ఘనంగా ఇండ్లకు శంఖుస్థాపన కార్యక్రమం విజయవంతంగా పూర్తీ అయింది.



ఈ కార్యక్రమంలో నాచెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్ర నాగాప్రసాద్, మాజీ ఎంపిటిసి మక్తల రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ, గణపరపు నరసింహారావు , సి పి యం. నాయకులు పొన్నం శివరాజు, నాచేపల్లి గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు చిలకల లింగయ్య, గ్రామ యస్టీ సెల్ నాయకులు లచ్చిరాము, పాలేరు యూత్ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు గట్టిగుండ్ల విజయ్, మరియు గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లియువ చైతన్య సైకిల్ యాత్ర కు సంఘీభావం తెలియజేసిన సిపిఎం నాయకులు పొన్నం, ఎస్సై పొదిలి వెంకన్న

బోనకల్, జూన్ 7, నిజం చెపుతాం:
ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మద్యం మొదలగు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న “యువ చైతన్య సైకిల్ యాత్ర”శనివారం 9వ రోజు బోనకల్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా వారికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం మండల కమిటీ, డివైఎఫ్ఐ మండల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారులి
బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారుదులకు అభినందనలు, సంఘీభావ సందేశం ఇచ్చారు,డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగాని వెంకటేష్, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు చేదే వెంకటేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామకృష్ణ, బోనకల్ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, బూర్గుల అప్పచారి, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, గంగుల శివ, కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ యువజన సంఘం సహాయ కార్యదర్శి మల్లెల ఉపేంద్ర, అంబటి సంపత్, ఉప్పర గోపి, దారగాని కృష్ణ, కొమ్మినేని సీతారాములు, కిచోక యశ్వంత్ తదితరులు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారధులకు అభినందనలు, సంఘీభావం తెలియజేశారు.



# మహిళలకు స్వయం ఉపాధి అవకాశం

సోమాజిగూడ, జూన్ 7(నిజం చెప్తాం):సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ, న్యూ ఢిల్లీ నుండి మహిళలకు నర్సరీ టీచర్స్/ ఉద్యోగస్తురాలి గా మారేందుకు అవకాశం అందిస్తుంది, ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ , మహిళల స్వయం ఉపాధి పథకంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 100 ప్రీ-స్కూల్స్ ప్రారంభించే అవకాశాన్ని అందిస్తోంది. ఈ ప్రాజెక్టును గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి అమలు చేస్తూ, ప్రతి స్కూల్ కి రూ. 3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.
ఇంటర్మీడియట్, ఆపై చదివిన మహిళలకు ఈ ప్రాజెక్టులో భాగంగా ఉపాధి కల్పించ బడును,
ప్రీ-స్కూల్ టీచర్లు గా ఉద్యోగం ఇచ్చి, టీచర్ ట్రైనింగ్ ఇవ్వబడును, %ఖ+జ% ఆమోదిత విశ్వవిద్యాలయం నుండి సర్టిఫికేట్ ఇప్పించి, మీ స్వంత ప్రీ- స్కూల్ను ప్రారంబించ డానికి లేదా టీచర్ గా పని చేయాలని ఆసక్తి గల మహిళలు సంప్రదించవలసిన నెంబర్ : 7012403800.

# బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 08(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండగ సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం రోజు నారాయణఖేడ్ నియోజక వర్గం లోని ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్ తెలియజేశారు..
అనంతరం మాజీ ఎమ్మెల్యే గారిని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు నవాబ్,దస్తగిరి, సలీం శాలువాతో సన్మానించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్సాహంగా యోగా కార్యక్రమం

**–కాకినాడ మెయిన్ రోడ్డు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి ఎల్ఐసీ బిల్డింగ్ సెంటర్ వరకు సుమారు 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం నిర్వహణ.**
**–ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు యువత, మహిళలు, విద్యార్థులు.**
**–ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి.**
**–జిల్లా అంతటా యోగాంధ్రకు సంబందించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహణ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగలి**



కాకినాడ, జూన్ 7 (నిజం ప్రతినిధి):
వివిధ వృత్తులలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన ప్రత్యేక యోగా కార్యక్రమం శనివారము కాకినాడ మెయిన్ రోడ్డు టూ టౌన్ పోలీస్ నుంచి ఎల్ఐసీ బిల్డింగ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, అడిషనల్ ఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, కాకినాడ ఆర్డీవోఎస్.మల్లిబాబులతో పాటు సుమారు 7 వేల మంది ఉపాధ్యాయులు హాజరై యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో గత నెల మే 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నమన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ఇప్పటివరకు 8.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 7 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ యోగ సాధన కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు వరకు మాత్రమే పరిమితం కాకుండా నిత్య జీవితాల్లో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఆయన తెలిపారు. జిల్లా అంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతొందని తెలిపారు. జూన్ 21న జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో యోగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు జరిగిన యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులను ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికార యంత్రాంగానికి పూర్తి సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.
ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ..మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంల్లో భాగస్వామ్యం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి ఆరోగ్యం చాలా అవసరమని, నిత్యం వివిధ రకాల మందులు వాడుతూ ఆరోగ్యం పాడు చేసుకోకుండా యోగ సాధన చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. గౌరవ దేశ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో దృఢ సంకల్పంతో యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. యోగ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి.. పరిశుభ్రత, పచ్చదనం వంటి కార్యక్రమాలతో పాటు అందరి ఆరోగ్యంపైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు యోగాంధ్ర కార్యక్రమం కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గుర్తు చేశారు. మన పూర్వీకులు యోగాను సాధన చేయడం ద్వారానే ప్రశాంతమైన జీవనాన్ని గడిపారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా యోగా సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగ డే సందర్భంగా మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా గురించి గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలనేది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆయన తెలిపారు. రోజువారి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని దాని నుంచి బయటపడడానికి యోగ తప్పనిసరి అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా చేస్తున్న యోగవల్ల 80 సంవత్సరాలు అయిన కూడా ఇంకా ఎంతో ఎనర్జిటిక్ గా పనిచేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకులు రామానంద అందరిచేత ప్రజలు, అధికారులు, యువత మహిళలతో ఆసనాలు సాధన చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆయుష్ వైద్య అధికారి అలీ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా సందడే సందడి

**–మురిపించిన సినీ నటి నిధి అగర్వాల్**
**–ఆకట్టు కున్న ఉదయ భాను**



మచిలీపట్నం, జూన్ 7,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.
మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో జరుగుతున్న బీచ్ ఫెస్టివల్స్ ఒక ప్రక్క సందడిగాను,మరోపక్క రంజు గాను జరుగుతున్నాయి. హోరెత్తిచే సంగీత కచేరీలు,ఉత్సహపరిచే క్రీడా పోటీలు,ఆకట్టుకొనే కార్యక్రమాలు,నోరూరించే ఫుడ్ కోర్టులు, ఎక్కడ చూసినా కోలాహలమే. ఈ నెల 5 నుంచి ప్రారంభ మైన మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్స్ వూపందు కొన్నాయి. చిన్న పిల్లలు దగ్గర నుండి,పెద్ద వారి వరకు ఈ వేడుకలు ఎంతో ఆకట్టు కుంటున్నాయి. మరీ ముఖ్యంగా సినీ, టీవీ నటుల రాకతో ప్రజలకు ఉత్సహం కట్టలు తెంచుకుంది. మరీ ముఖ్యంగా ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బీచ్ ఫెస్టివల్స్ లో వొక్క సారిగా మెరవటంతో అభిమానుల కేరింతలు హద్దే లేకుండా పోయింది. తమ అభిమాన నటి దర్శనంతో యువతలో ఉత్సహం ఒక్కసారిగా కట్టలు తెచ్చుకోంది. అలాగే టీవీ నటిగా,సినీ నటిగా ,మంచి యాంకర్ గా పేరు తెచ్చుకున్న ఉదయ భాను సైతం తరలి రావడంతో బీచ్ ఫెస్టివల్స్ కళ కళ లాడింది. మాస్ లో మంచి పేరు ఉన్న ఉదయ భాను తన మేనరిజంతో వ్యాఖ్యాతగా తన సత్తా చాటింది. అదేవిధంగా జబర్దస్త్ టీమ్ సైతం తాము ఏమాత్రం తక్కువ కాదు అన్నట్లు ప్రజలను నవ్వులతో ఆనంద పరిచింది. హోరెత్తించే డ్యాన్సులు,కళాత్మకమైన భరత నాట్యాలు,తెలుగు సంస్కృతిని చాటి చెప్పే పసందైన ప్రదర్శనలు. అబ్బో ఒక్కటేమిటి ఏది చూసినా అబ్బుర పరిచే కార్యక్రమాలు. బీచ్ కు వచ్చిన వారికి పసందైన రుచులు అందించటానికి ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టులు. అటు శాఖా హారం,ఇటు మాంశా హారం ,నోరూ రించె టిఫిన్లు,తిను బండారాలు,ఎవరికీ కావలసిన వారికి కావాల్సిన రకాలు అక్కడ దొరుకు తున్నాయి. ఇంక కొద వేముంది .పిల్లలకు కావాల్సినంత సందడి. మరోపక్క క్రీడా పోటీలు. ఉత్కంఠంగా,జోరుగా సాగుతున్న ఆటల పోటీలను యువత,పిల్లలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఎక్కడ చూసినా కోలాహలమే.

# కాకినాడలో 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగ

**–ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి..**
**–జిల్లా అంతటా యోగాంధ్రకు సంబందించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహణ..**
**–జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగలి**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 7:-
వివిధ వృత్తులలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన ప్రత్యేక యోగా కార్యక్రమం శనివారము కాకినాడ మెయిన్ రోడ్డు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఎల్ఐసీ బిల్డింగ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, అడిషనల్ ఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, కాకినాడ



ఆర్డీవోఎస్.మల్లిబాబులతో పాటు ఇతర శాఖల అధికారులు, 7 వేల మంది ఉపాధ్యాయులు హాజరై యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ:అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో గత నెల మే 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నమన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ఇప్పటివరకు 8.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 7 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ యోగ సాధన కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు వరకు మాత్రమే పరిమితం కాకుండా నిత్య జీవితాల్లో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఆయన తెలిపారు. జిల్లా అంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతొందని తెలిపారు. జూన్ 21న జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో యోగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు జరిగిన యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులను ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికార యంత్రాంగానికి పూర్తి సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో భోజనాలు పంపిణీ



తూర్పుగోదావరి జిల్లా నిజం చెప్తా న్యూస్ అనపర్తి జూన్ 6 11 జిల్లాల ఏపీఇపిడిసియల్ షిఫ్ట్ ఆపరేటర్ ప్రతినిధులు డిస్కమ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కురసాల జ్యోతి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శ్రీ తెతలి రామిరెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమం లో మధ్యాహ్నం భోజనాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో తెతలి నారాయణ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, తాడి చంద్ర శేఖర్ రెడ్డి, చేవలి శ్రీనివాస్, తదితరులు పాలుగున్నారు.

# కటకం శెట్టి బాబి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 7 :-



నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యాలు ప్రాధాన్యంగా తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ కృషి చేస్తున్నారని కరప నీటి సంఘం డిసి చైర్మన్ పుణ్యమంతుల గంగ సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం పురస్కరించుకుని కాకినాడ రూరల్ నియోజకవర్గంలో నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి ఆధ్వర్యంలో తలపెట్టిన కంటివైద్యశిభిరాలు కొనసాగుతున్నాయి... శనివారం కరప మండలం వేములవాడ గ్రామంలో కటకంశెట్టి బాబి ఆదేశాలమేరకు ప్రజలకొరకు ఉచిత కంటివైద్య శిభిరం నిర్వహించారు. ఈ కంటివైద్య శిభిరంలో సుమారు 200 మంది పరీక్షలు చేయించుకోగా అందులో 50 మందికి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. ఈ సంధర్భంగా కరప నీటి సంఘం డిసి చైర్మన్ పుణ్యమంతుల గంగ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యాలు ప్రాధాన్యంగా తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ కృషి చేస్తున్నారని, ఈ మేరకు కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నియోజకవర్గంలో గ్రామగ్రామాన కంటి వైద్య శిభిరాలు నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. కటకంశెట్టి బాబి నియోజకవర్గంలోని ప్రతిఒక్కరినీ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికి అండగా నిలవడం జరుగుతుందని, ప్రస్తుతం బాబి వంటి నాయకుడి నాయకత్వం నియోజకవర్గానికి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కరప మాజీ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క నాగేశ్వరరావు, మీసాల రాంబాబు, అప్పనపల్లి వెంకటనారాయణ, వాసంశెట్టి నారాయుడు, వాసంశెట్టి త్రిమూర్తులు, పింకీ ప్రసాద్, నక్క వీరన్న, ఎర్ర నీటి సుబ్రహ్మణ్యం, గుబ్బల భాస్కరరావు, చోడిశెట్టి కృష్ణ, పెంటపాటి చక్రం, మార్కండేయులు, సవరపు సత్తిబాబు, తోట కృష్ణ, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు

# ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మోడరన్ సంచలన విజయభేరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.**




జూన్ 7-నిజం చెపుతాం న్యూస్. శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో రామచంద్రపురం మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలతో రికార్డు స్థాయి ఫలితాలు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకు గాను పి. వి. వి. ఎస్. ఎస్. ఎస్. సంజన 466, జి. పూజిత -465,సి. హెచ్. భవ్య శ్రీ -465,ఎ. మనోజ్ -465,ఎం. మౌనిక -465,ఎ. తరుణ్ -465,కె. జిష్ణు -464,బి. సంధ్య -464,టి. రమ్యశ్రీ -464,ఎన్. తనూజ -464,బి. సాయి శ్రీకర్ -464,ఆకుల సాయి సుజి -463,కె. హారిక -463,డి. జయ చంద్రిక -463,జి. ఫణి శ్రీ -463,బి. శశిరేఖ -463,డి. భావన-463,ఎన్. కౌశిక్ -462,పి. ఝాన్సీ -461,జె. ముకుంద ప్రియ-461,ఆర్. సత్యశ్రీ -461,వి. నిహాల్ -461,జి. గౌతమి -461,సి. హెచ్. శ్రీరామ్ -460,ఎం. శ్రీ వైష్ణవి -460 మార్కులతో 25 మంది 460 పైబడి మార్కులు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా బైపీసీ నందు 440మార్కులకు గాను కే గీత శ్రీ 434, ఎ. ప్రసన్న 433, ఆశీరా రావు 432,పి. వైష్ణవి-430 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను ఎం కామేశ్వరి 488, టి. భువనేశ్వరి 485, మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు.

# టోర్నమెంట్లో సింహాద్రి 11 విజయంలు

పిఠాపురం కాంసెన్సీ యు.కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) జూన్ 7
పిఠాపురం నియోజకవర్గ ఉప్పాడ కొత్తపల్లి మండలం స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సుమారు 20 రోజులుగా ఏడు టీములు మధ్య హారా హారీ పోటీ జరిగింది ఈ పోటీలో సింహాద్రి 11 టీం 6 లీగ్ మ్యాచ్లాడి ఒక సెమీఫైనల్ మరియు జేఎల్ టీం తో ఫైనల్ చేరి విజేతగా నిలిచింది కెప్టెన్ చొక్కా కుమార్ తన టీం సహాయంతో ఫైనల్ వరకు తీసుకెళ్ళు విజేతగా నిలిపారు ఈ మ్యాచ్ ను చూసేందుకు ఉప్పాడ కొత్తపల్లి పరిధిలో పెద్ద ఎత్తున ప్రేక్షకులు వచ్చారు క్రికెట్ ప్రియులు మ్యాచ్ కి రానివారు స్కోర్ బోర్డ్ ను చూసే విధంగా స్పోర్ట్స్ క్లబ్ వారు క్రిగ్ యాప్ ను ఉపయోగించి స్కోర్ ని చూసే విధంగా ఏర్పాటు చేశారు.

# నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



రామగుండం జూన్ 7, (నిజం న్యూస్)
28 డివిజన్.లో ఉగడ్ నిర్మాణ పనులు ప్రారంభం. నిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసనసభ్యులు అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 28 డివిజన్లోని,వినోభా నగర్ లో ఎస్.డి.ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో ఉగడ్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా.ప్రారంభించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు,స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో..అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# విజన్ ప్లాన్ పై సంబంధిత అధికారుతో సమీక్ష సమావేశం

కాకినాడ, జూన్ 7 (నిజం ప్రతినిధి):ఈ నెల 9న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అన్ని జిల్లాల, నియోజకవర్గాల విజన్ ప్లాన్ ఆవిష్కరించనున్నారని, ఇందుకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్ట్ హాలులో విజన్ ప్లాన్ పై సంబంధిత అధికారులు, జిల్లా, నియోజకవర్గ స్థాయి విజన్ ప్లాన్ ఆవిష్కరణ, రైసింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రధాన ఉత్సవ కార్యక్రమం, జిల్లాలో గత జూన్ ఇప్పటివరకు పూర్తయిన పనులు ప్రారంభోత్సవాలు, మంజూరు చేసిన పనులు శంకుస్థాపనలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు జిల్లాలోనూ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు , నియోజక వర్గ స్థాయి అధికారులు నియోజకవర్గంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఏ నియోజకవర్గంలో టీంతో నైనా ముఖ్యమంత్రి నేరుగా విజన్ ప్లాన్ పై మాట్లాడే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా అధికారులు అందరూ సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం బాలాజీ చెరువులో గల టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆహ్వానించడం వారికి రిజిస్ట్రేషన్ వారి బయోడేటాలు తీసుకోవడం తదితర కార్యక్రమాలు , మీటింగ్ నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు . ఈ నెల 11వ తేదీన ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు పూర్తి చేసిన పనులు ప్రారంభోత్సవం చేపట్టాలని, నూతనంగా మంజూరు చేసిన పనులకు శంకుస్థాపనలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నియోజకవర్గం స్థాయి కార్యక్రమం ఎక్కడ ఏర్పాటు చేయాలనేది సంబంధిత నియోజకవర్గం శాసనసభ్యులతో సంప్రదించి వారి నిర్ణయం మేరకు కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమం నిర్వహించేటప్పుడు అన్ని శాఖలు ఇప్పటివరకు పూర్తయిన పనులు ప్రణాళిక ప్రకారం ప్రారంభోత్సవాలు చేపట్టాలని , మంజూరు అయిన పనులకు శంకుస్థాపనలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , డిఆర్ఓ జె.వెంకట్రావు , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ



రామగుండం ఆర్ సి జూన్ 7,( నిజం న్యూస్)
త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని, శనివారం శారదా నగర్,రామగుండం,ఫోర్ ఇంక్లైన్ ఈద్గాలలో జరిగిన బక్రీద్ కార్యక్రమంలో పాల్గొని,ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే మాట్లాడుతూ. బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి,అల్లాకి విధేయతకు ప్రతీక. ప్రవక్త ఇబ్రాహీం(అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత,ధైర్యం,భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో,మానవత్వంలో ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఆయన దృష్టిలో ప్రతి మతస్తుడూ.. సమానంగా గౌరవించబడతాడు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి,ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు తీసుకొచ్చారు. ముస్లిం సోదరులకు కావలసిన మౌలిక వసతులు,మసీదు అభివృద్ధి,గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ప్రాధాన్యతగా చూస్తోందాని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో. రామగుండం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా అభివృద్ధి చేసి, చూపిస్తానని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో ఉన్న,ఈద్గాలు కాబ్రస్థాన్ ల అభివృద్ధికి సింగరేణి నుండి 95లక్షలు,ప్రభుత్వం నుండి 4 కోట్ల 11లక్షల రూ. నిధులు విడుదల చేపించడం పట్ల ముస్లిం సోదరులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, తదితరులున్నారు.

# రోడ్లపై వాహనాలు నిలపవద్దు



రామగుండం ఆర్ సి, జూన్ 7,(నిజం న్యూస్)
రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ రామగుండం కమిషనరేట్ పరిధిలోని,అన్ని రోడ్లు, అన్ని రకాల రోడ్ల పైన మరియు పట్టణ వాహనదారులు వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ.. రోడ్డు ప్రమాదాలకు కారణ మవుతున్నారని,కాబట్టి వాహనాలు రోడ్లపైన నిలిపి, వీధుల్లో నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించే వాహనదారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధి పారిశ్రామిక ప్రాంతం అయినందున,అనేక భారీ వాహనాల రాకపోకలు ఉంటున్నాయని మరియు రాజీవ్ రహదారిపై కూడా.. నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నందున, వాహన యజమానులు, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, ఆయన సూచించారు. మద్యం సేవించి,వాహనం నడిపిన,హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపిన,జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు దేశంలో సగటున 1500 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో దాదాపు 500 మంది చనిపోతున్నారని, గాయాలవుతున్నాయని తెలిపారు. సగటున ప్రతి సంవత్సరంలో..దేశంలో రోడ్డు ప్రమాదాలు బారినపడి 1.65 లక్షల మంది చనిపోతున్నారని,4 లక్షల నుంచి,5 లక్షల మందికి తీవ్ర గాయాలు అవుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన రెండు ప్రపంచ యుద్ధాల కన్నా..రోడ్డు ప్రమాదాలలో చనిపోయిన వారి సంఖ్య,గాయపడిన వారి సంఖ్య అధికంగా ఉందని ఆయన తెలిపారు. అతివేగంగా మద్యం మత్తులో వాహనాలు నడపటం,సీటు బెల్టు, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం,ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం వలన, అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నారని, తెలిపారు. తల్లిదండ్రులు, వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, దానివలన మైనర్ల జీవితాలు ప్రమాదలో పడుతున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వాహన యజమానులు, యజమానులు పూర్తి నిబంధనల ప్రకారం, రవాణా నియమాలు పాటిస్తూ. సరుకులు రవాణా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. రామగుండం ట్రాఫిక్ ఏసీపీతో పాటు,సిఐలు అనిల్ కుమార్, రాజేశ్వరరావు సత్యనారాయణ పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన



గోవిందరావుపేట జూన్ 07( నిజం చెబుతాం)గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెం గ్రామంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెం గ్రామంలో ఎస్.సి. సబ్ ప్లాన్ చట్టం కింద వచ్చిన సీసీ రోడ్లను ములుగు జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బొల్లు కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్ల జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి, కందుల అశోక్, బద్దం పద్మారెడ్డి, లింగంపల్లి యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొల్లాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం



గూడూరు ప్రతినిధి జూన్ 07 నిజం చెబుతాం,గూడూరు మండలం కొల్లాపురం గ్రామంలో బడి బాటలో బాగంగాలో ,కొల్లాపురం గ్రామం లలో జడ్పీ.హెచ్ .ఎస్ కంబాలపల్లి పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట ఇంటి ఇంటి తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించ వలసినది గా విద్యార్థుల తల్లి తండ్రులు కోరనైనది ప్రభుత్వ చేరడం వల కలిగే లాభలు వివరించడం జరిగినది .ఈ కార్య క్రమం లో హెచ్.ఎం. జి.ఉప్పలయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి ,సతీష్ కుమార్ ,వెంకటేశ్వర్లు ,మల్లారెడ్డి యుంగేందర్, మంగీలాల్ ,సురేష్ ,విద్యార్థుల తల్లి తండ్రులు పాలుగోన్నారు.